PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 08.03.2013, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 40 పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ? సంరక్షణ కొరకు...

Dr. T. Ravikumar's

రిచ్ హాస్పిటల్

రవి చిన్నపిల్లల హాస్పిటల్

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com



## పి.యం సీటుకై...

# కయ్యం మొదలు



రాబోయే కాలానికి కాబోయే ప్రధాని ఎవరు...? ఈ ప్రశ్నకు వినిపిస్తున్న పేర్లు రెండే...! ఒకటి రాహుల్‌గాంధీ, రెండు నరేంద్రమోడీ...! మరి ఈ ఇద్దరిలో ప్రధాని అయ్యేదెవరు...? ఈ ప్రశ్నకు రాబోయే లోక్‌సభ ఎన్నికలలో దేశప్రజలే సమాధానం చెబుతారు. ఆ ప్రజల మెప్పును పొందడానికి, ఆ ప్రజల ఓట్లను దక్కించుకోవడానికి వీళ్లిద్దరూ కత్తిసాముకు సిద్ధమయ్యారు. పరస్పర విమర్శల బాణాలను ఎక్కుపెట్టి సూటిగా వదులుతున్నారు.

### అమ్మ అండతో ఒకరు...

### అభివృద్ధితో మరొకరు...

లోక్‌సభకు ముందస్తు ఎన్నికలొస్తే ఈ ఏడాది చివర్లో ఎన్నికలుంటాయి. నిర్ణీత గడువు ప్రకారమైతే 2014మార్చి లేదా ఏప్రిల్‌లో ఎన్నికలుంటాయి. 2004లో యూపిఏ ప్రభుత్వం ఏర్పడ్డప్పటికి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న ఆలోచన లేదు. ఆయన వయసు అందుకు సరిపోక సోనియాగాంధీని ఆ పీఠం ఎక్కించాలనుకున్నారు. కాని రాజ్యాంగ పరమైన అభ్యంతరాలు అడ్డొచ్చి మన్మోహన్‌సింగ్‌ను ప్రధానిగా చేసి త్యాగమయి అన్న బిరుదును ఆమె తన ఖాతాలో జమచేసుకుంది. 2009లో తిరిగి యూపిఏ గెలిచింది కాబట్టి మన్మోహన్‌సింగ్‌నే ప్రధానిగా కొనసాగించాల్సి వచ్చింది. రెండో టర్మ్‌తో ఆయనకు గడువు పూర్తయినట్లయ్యింది. ఇక అర్జంట్‌గా రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలనే తాపత్రయం కాంగ్రెస్ నాయకుల్లో చాలాకాలం నుండే మొదలైంది. ప్రధానికుర్చీలో ఇందిరమ్మ కుటుంబ సభ్యులు కూర్చుంటే తప్పితే ఇంకెవరు కుర్చున్నా కాంగ్రెస్ నాయకుల కళ్లు, కడుపు ఓర్చుకోలేదు. స్వయంగా సోనియాగాంధీ ఎంపిక చేసింది కాబట్టి మన్మోహన్‌సింగ్ కింద మంటపెట్టలేదు వీళ్లు. 2014 ఎన్నికలలో రాహుల్‌ను ప్రధానిని చేయాలన్న లక్ష్యం బలంగా ముదరడంతో ఇటీవలే ఆయనను కాంగ్రెస్‌పార్టీకి ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు. అంటే ప్రధాని రేస్‌లోకి దింపే రిహార్సల్స్‌లో ఇది మొదటి అడుగు. ఇక రేపు ప్రచారబాధ్యత అంతా కూడా ఆయనదే!

ఇక రెండో ప్రధాని అభ్యర్థి నరేంద్ర మోడీ! మంచిగానో, చెడుగానో ఈరోజు దేశమంతా మార్మోగుతున్న పేరు. గుజరాత్ అల్లర్లకయినా, గుజరాత్ అభివృద్ధికైనా ఆద్యుడు, బాద్యుడు ఆయనే! అయితే మతవాది నుండి అభివృద్ధివాదిగా తనను తాను మలచుకోవడంలో మోడీ చాలా వరకు విజయవంతమయ్యాడని చెప్పవచ్చు. మోడీని మతం విషయంలో దూషించేవాళ్లు, ద్వేషించేవాళ్లు సైతం ఆయన అభివృద్ధి పంథాను ప్రశంసించకుండా వుండలేరు. ఎందుకంటే అవినీతి రహిత అభివృద్ధికి ఆయన నమూనాలా నిలిచారు. నేటి (మిగతా 5వ పేజీలో)

## రాజధానిలో...

# రక్తపిశాచాలు



**• నగరంపై ఉగ్రశక్తుల పంజా**


అటు ఉగ్రవాదం... ఇటు వేర్పాటువాదం... అంతర్జాతీయ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ నగరాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. దేశానికి రెండోరాజధానిగా హైదరాబాద్‌ను మార్చాలని దివంగతనేత వై.యస్.రాజశేఖరరెడ్డి కృషి చేస్తే, ఇప్పటి పాలకులు దానిని ఉగ్రవాద చర్యలకు రెండోనగరంగా మారుస్తున్నారు. దేశంలో ముంబై తర్వాత ఉగ్రవాద చర్యలకు వేదికవుతున్న రెండో నగరం హైదరాబాదే!

వేర్పాటువాదం, ఉగ్రవాదం, మత ఘర్షణలు లేకుంటే భారతదేశంలోనే అత్యంత అందమైన నగరంగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటుంది. కొన్ని ప్రాంతాలను తీసి పక్కనపెడితే చెన్నై, బెంగుళూరు, తిరువనంతపురం వంటి నగరాలకంటే హైదరాబాద్ ఎంతో అందంగా వుంటుంది. చంద్రబాబు, వై.యస్.రాజశేఖరరెడ్డిలు హైదరాబాద్‌ను అంతగా అభివృద్ధి చేసారు. వాతావరణం ప్రశాంతంగా వుంటే హైదరాబాద్‌కు విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చి అభివృద్ధిపరంగా ఇంకా ఎంతో ముందుకుపోయేది.

కాని తెలంగాణ ఉద్యమం హైదరాబాద్‌ను ఒకరకంగా నాశనం చేస్తే, (మిగతా 5వ పేజీలో)

## షర్మిల 'బ్రదరే' లక్ష్యంగా...

# 'బ్రదర్' అనిల్‌పై బాణాలు



**• మత సెంటిమెంట్‌తో జగన్‌పై దాడి**

రాష్ట్రంలో రాజకీయ వాతావరణం చాలా హాట్‌గా వుంది. ఎవరూ మార్చలేనంతగా మారిపోయింది. ప్రభుత్వాన్నే కాదు, రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షాన్ని కూడా తరిమికొట్టాలనేంత కసితో జనం వున్నారు. కాంగ్రెస్, తెలుగుదేశంలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు జగన్ కోసం ఎదురుచూస్తున్నారు. జగనే స్వయంగా వచ్చి కాంగ్రెస్‌కో తెలుగుదేశంకో ఓటేయమని చెప్పినా ప్రజలు వినిపించుకునే పరిస్థితి లేదు. జగన్‌కు అనుకూలంగా ఇంత బలంగా మారిపోయింది వాతావరణం.

ప్రజలలో జగన్ ఇమేజ్‌ను తగ్గించడానికి కాంగ్రెస్, తెలుగుదేశంల వద్ద ఎలాంటి ఆయుధాలు లేవు. ఇక మిగిలిన చివరి ఆయుధమల్లా మతమే! ప్రజల మనోభావాలతో ముడిపడిన సున్నితమైన అంశమిది. వాస్తవంగా ప్రజల ఆలోచనా ధోరణిలో అతితక్కువ సమయంలో మార్పు తేగలిగింది మతమనే సెంటిమెంటే!

ఇప్పుడు ఆ ఆయుధాన్నే ఆధారంగా చేసుకునే జగన్ ఇమేజ్‌ను తగ్గించేందుకు ప్రత్యర్థిపార్టీలు కృషి చేస్తున్నాయి.

ఈ దేశాన్ని పరోక్షంగా శాసిస్తున్న సోనియాగాంధీ జన్మతహ క్రైస్తవ మతస్థురాలు. రాజీవ్‌గాంధీని వివాహమాడాక (మిగతా 5వ పేజీలో)

END OF SEASON SALE

FLAT 25% Off

శారీస్, గాగ్రాస్, సల్వార్స్, డ్రస్ మెటీరియల్స్ లపై

FLAT 20% Off

లేడీస్ వెస్ట్రన్ వేర్, మెన్స్ వేర్ లపై

కళానికేతన్ షాపింగ్ మాల్

ట్రంక్ రోడ్, గాంధీనగర్, నెల్లూరు. ఫోన్ 2316677

# సిఐ నుండి సిఐడికి

## -: డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబు :-



వి.యస్.రాంబాబును సత్కరిస్తున్న ఎస్పీ బి.వి.రమణకుమార్

ఎవరు స్టేషన్‌లో వున్నారంటే రాజకీయ పైరవీకారులు అక్కడికి రావడానికి భయపడతారో, ఎవరు రోడ్డు మీదకు వచ్చారంటే అక్కడున్న జులాయిలు, పిక్‌పాకెటర్లు పరుగులు తీస్తారో, ఎవరు గస్తీ తిరుగుతున్నారంటే దొంగలు ఆ ఏరియాలోకి రావడానికి జంకుతారో ఆ పోలీసు అధికారే వాకా శ్రీరాంబాబు. అందరికీ తెలిసిన పేరు పోలీసు రాంబాబు. లాఠీ దాకా కాదు నోటి మాటతోనే అరాచక శక్తుల ఫ్యాంట్లు తడిచేలా చేసే రీల్ సాయి కుమార్ కాదు రియల్ సాయికుమార్ రాంబాబు. నెల్లూరు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనకు ఇటీవలే డిఎస్పీగా పదోన్నతి లభించింది. డిజిపి దినేష్‌రెడ్డి వద్ద వున్న మంచి గుర్తింపు అయితేనేమీ, ఎస్పీ బి.వి.రమణకుమార్‌కు ఆయన పట్ల వున్న నమ్మకమైతేనేమీ నెల్లూరులోనే సిఐడి డిఎస్పీగా ఆయనకు పోస్టింగ్ ఇచ్చారు. ఈమేరకు ఆయన విధి నిర్వహణలోకి కూడా దిగిపోయారు.

గుంటూరుజిల్లా చెరుకుపల్లికి చెందిన రాంబాబు 1989లో పోలీసు వృత్తిలోకి అడుగుపెట్టారు. ఎస్ఐగా కలిగిరి, బిట్రగుంట, గూడూరు వన్‌టౌన్, బుచ్చి, కావలి, వెంకటగిరి, నెల్లూరు త్రీటౌన్, నెల్లూరురూరల్‌లో పనిచేసారు. ఆ తర్వాత సిఐగా పదోన్నతి మీద సిఐడి సిఐగా హైదరాబాద్, తిరుపతిలలో పనిచేసారు. అనంతరం నెల్లూరునగరం, అర్ధంకి, కోవూరులలో లా అండ్ ఆర్డర్ సిఐగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ సిఐగా పనిచేస్తూ డిఎస్పీగా పదోన్నతి పొందారు. ముఖ్యంగా నెల్లూరు త్రీటౌన్, రూరల్‌లో పనిచేసినప్పుడు పోలీసుశాఖలో మంచి గుర్తింపు పొందారు. గతంలో ఎస్పీలుగా పనిచేసిన కె.శ్రీనివాసరెడ్డి, కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డిల వద్ద తన పనితీరుతో ప్రశంసలు పొందారు. కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ఎస్పీగా వున్న సమయంలో సంచలనం సృష్టించిన కేథలిక్ సిరియన్ బ్యాంకులోని కోటిరూపాయల నగలు దోపిడీ కేసులో ఇంటిదొంగను పట్టడంలో కీలకపాత్ర పోషించింది అప్పుడు త్రీటౌన్ ఎస్ఐగా వున్న రాంబాబే! పోలీసువృత్తిలో ఎన్నో సంచలన కేసులను శోధించి ఛేదించిన రికార్డు ఆయనది. సిఐడి డిఎస్పీగా కూడా అలాంటి పనితీరుతో రాణించాలని 'లాయర్' అభినందిస్తోంది.

### సిఐడి డిఎస్పీ రాంబాబుకు ఘనసత్కారం:

నెల్లూరు సిఐడి విభాగంలో డిఎస్పీగా పదోన్నతి పొందిన వి.యస్.రాంబాబును సోమవారం పోలీసు ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో రాంబాబు పోలీసుశాఖలో అందించిన పలు సేవలను గురించి అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బివి రమణకుమార్ ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాసులురెడ్డి, ఏఎస్పీ ఎల్‌టి చంద్రశేఖర్, ఏఆర్ ఏఎస్పీ ఏసి నాగేశ్వరరావు, డిఎస్పీలు పి.వెంకటనాథ్‌రెడ్డి, బాలవెంకటేశ్వరరావు, హనుమంతరావు, రాజమహేంద్రనాయక్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# లాయర్‌కు చెన్నై నెల్లూరీయుల ఆత్మీయసత్కారం



దాదాపు 30సంవత్సరాలుగా "లాయర్" పత్రిక వేదికగా సాహిత్య రంగంతో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవాకార్యక్రమాలతో ఎన్నో సత్‌కార్యక్రమాలకు వారధిగా నిలుస్తున్న 'లాయర్' పత్రిక సంపాదకుడు తుంగా శివప్రభాత్‌రెడ్డి సేవలకు గుర్తుగా అంతర్జాతీయ వేదికలపైన 'నాటా' మరియు 'ఆటా' సంస్థలు అవార్డులతో సత్కరించిన విషయం అందరికీ తెలిసిందే! నెల్లూరుజిల్లా ఖ్యాతిని అంతర్జాతీయస్థాయిలో తెలియజేసి, జిల్లా స్థానిక పత్రికారంగానికే వన్నెతెచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని గతంలో బెంగుళూరులో నివసిస్తున్న నెల్లూరీయులంతా కలసి ప్రముఖ దాత, పారిశ్రామికవేత్త జె.యస్.రెడ్డి ఆధ్వర్యంలో 'లాయర్' సారధి 'ప్రభు'ను బెంగుళూరులోని ఇందిరనగర్‌క్లబ్‌లో సత్కరించారు.

నేడు అదే ఆనవాయితీతో చెన్నైలో నివసిస్తున్న నెల్లూరీయులంతా ఒక్కటై సుప్రసిద్ధ వైద్యశిరోమణి డాక్టర్ సి.యం.కె.రెడ్డి అధ్యక్షతన 'మీట్ & గ్రీట్' పేరుతో శివప్రభాత్‌రెడ్డిని అభినందించే కార్యక్రమాన్ని చేపట్టారు. మార్చి10వ తేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినంరోజు టి.నగర్‌లోని ఆంధ్రాక్లబ్ ప్రాంగణంలోని గోదావరి హాల్‌లో సాయంత్రం 6గంటలా 5నిముషాలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రముఖులు, చెన్నైలో నివాసముంటున్న బీజేపీ జాతీయ నాయకులు, రాజ్యసభసభ్యులు ముప్పవరపు వెంకయ్య నాయుడు, సినీ నేపథ్యగాయకులు, పద్మభూషణ్ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం, కెన్సెస్‌గ్రూప్ ఛైర్మెన్ కె.నరసారెడ్డి, ప్రముఖ సినీదర్శకులు సింగీతం శ్రీనివాసరావులు అతిథులుగా పాల్గొంటున్నారు. శ్రీమతి ఎస్.పి.శైలజ ప్రార్థనతో ప్రారంభమయ్యే కార్యక్రమంలో శివప్రభాత్‌రెడ్డిని సభకు పరిచయం చేసే కార్యక్రమాన్ని వెన్నెలకంటి నిర్వహిస్తారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కె.అనిల్‌కుమార్‌రెడ్డి కార్యక్రమానికి స్వాగతం పలుకుతారు. సుప్రసిద్ధ ఆడిటర్ జె.కె.రెడ్డి వందన సమర్పణ చేస్తారు. దోర్నాదుల హరిబాబు సారధ్యంలోని హరివిల్లు క్రియేషన్స్ వారి నవ్వుల సందడితో ప్రారంభమయ్యే ఈ అపురూప "ఆత్మీయ" సమావేశంలో చెన్నైలో నివాసముంటున్న నెల్లూరీయులందరూ పాల్గొనాలని రిసెప్షన్ కమిటీ పక్షాన డాక్టర్ సి.యం.కె.రెడ్డి కోరుతున్నారు.

# ఏ పాపం చేశామని ఈ కరెంటు శాపం

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కరెంటు చార్జీల దోపిడీని వ్యతిరేకిస్తూ కరెంటుకోతలు దుర్మార్గాన్ని ప్రశ్నిస్తూ జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినూత్న నిరసన వ్యక్తంచేశారు. 2వతేదీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లబాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరు కార్యాలయంకు చేరుకున్న వై.యస్.ఆర్.కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా అధికారులకి ట్యూబ్‌లైట్లు, బల్బులు, విసనకర్రలు అందజేశారు. నిరసన కార్యక్రమం ఉద్దేశించి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కరూపాయి కరెంటు చార్జీ పెంచకుండా కరెంటుకోతలు లేకుండా వేసవికాలంలో సైతం ముందస్తు పక్కా ప్రణాళికలతో ఇతర రాష్ట్రాల నుంచి కరెంటు కొనుగోలు చేసి దివంగత మహానేత వై.యస్ కరెంటు కష్టాల్లేని పాలనను ప్రజలకు అందించాడని కాని మహానేత వై.యస్. మరణం తరువాత ఆయన రెక్కల కష్టంతో అధికారం అనుభవిస్తున్న కాంగ్రెస్‌పార్టీ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు.

కార్యక్రమంలో ఆయన వెంట మాజీకౌన్సిలర్ కె.వి.రాఘవరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నరసింహయ్య ముదిరాజ్, మందా బాబ్జి, బత్తల వెంకటేశ్వర్లు, గుండాల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాలధర్మం

# చెన్నూరు వెంకటకృష్ణారెడ్డి



నెల్లూరుజిల్లా మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన చెన్నూరు వెంకటకృష్ణారెడ్డి తన 76వ యేట మార్చి 4వ తేదీ సోమవారం వేకువఝామున కాలధర్మం చెందారు. ఆయనకు భార్య ఇద్దరు సంతానం వున్నారు.

ఆయన కుమారుడు చెన్నూరు వెంకటేశ్వరరెడ్డి జిల్లా వాసులకి సుపరిచితుడే. శబరి శ్రీరామక్షేత్రం వ్యవస్థాపక ఛైర్మెన్‌గా, ప్రఖ్యాత నిర్మాణ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ డైరక్టర్‌గా, జిల్లా భారతీయ జనతాపార్టీలో అతికీలక వ్యక్తిగా వెంకటేశ్వరరెడ్డిని తెలియని వారు లేరు. వెంకటకృష్ణారెడ్డి తమ స్వగ్రామం చెర్లోపల్లిలో రైతుగా వుంటూ దాదాపు 3దశాబ్దాల క్రితం వ్యాపార నిమిత్తం నెల్లూరుకొచ్చి స్థిరపడిపోయాడు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యాపారాన్నే ఎన్నుకుని రైస్‌మిల్‌ను ప్రారంభించి నగర నివాసానికి అలవాటు పడినప్పటికీ ఆయన గ్రామాన్ని విస్మరించలేదు. తమ వూరి నుండి ఎవరొచ్చినా వాళ్ల అవసరాలను తీర్చేవాడు, వీలయినంత వరకు తనకు చేతనైన సహాయం చేసేవాడే తప్ప ఎవరినీ నొప్పించేవాడు కాదని ఆయన సహచరులు చెప్పారు. చెర్లోపల్లిలో పక్కా ఇళ్ళ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఎంతోమంది పేదవాళ్లకు తాను కూడా ఆర్థిక సహాయాన్ని అందించి వారికి గూడును ఏర్పాటు చేశాడు. ఎదిగేకొద్దీ ఒదగాలన్న నైజంతోనే తాను ఎంత సంపాదించినా అతి సామాన్య రైతుగానే తన జీవితం గడిపే వాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో వుంటూ తన 76వ యేట వెంకటకృష్ణారెడ్డి కన్నుమూశాడు. తండ్రి అడుగుజాడల్లో నడిచే వెంకటేశ్వరరెడ్డి కూడా అతి సాదా సీదాగా వుంటాడు. ఎవరు ఏ కార్యక్రమానికి పిలిచినా తప్పక హాజరౌతాడు. వ్యాపార నిమిత్తం హైదరాబాదులో వుంటునప్పటికీ తమ అమ్మానాన్నల కోసం తరచూ నెల్లూరుకు క్రమం తప్పకుండా వస్తూవుంటాడు. జిల్లాలో అన్ని పార్టీల వారితోనూ ఆయనకు మంచి పరిచయాలున్నాయి. అజాతశత్రువుగా పేరుండడంతో అనేకమంది ప్రముఖులు వెంకటేశ్వరరెడ్డిని కలిసి పరామర్శించారు.

బీజేపీ జాతీయనాయకుడు వెంకయ్యనాయుడుతో సహా పలు పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ప్రముఖులు ఆయనను నేరుగాను, ఫోన్లోనూ పరామర్శించారు. సి.వి.రెడ్డి కుటుంబానికి మనోస్థైర్యాన్ని కలుగజేయాలని భగవంతుడిని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలుపుతోంది "లాయర్".

# జేసీస్ అధ్యక్షుడిగా బి.ఆర్.శ్రీనివాసులు



బి.ఆర్.యాడ్స్ శీనయ్యను సత్కరిస్తున్న వివిధ పత్రికల బ్రాంచ్‌మేనేజర్లు

ఆయన ఇంటిపేరు 'తవ్వా' అయినా ఆయన అందరికీ బి.ఆర్. శ్రీనివాసులుగానే పరి చయం. గత 3దశాబ్దాలుగా అడ్వర్టైజింగ్ రంగంలో ఒక ప్రత్యేకగుర్తింపుని తెచ్చుకుని బి.ఆర్ యాడ్స్ సంస్థని ప్రగతి పథంలో నడిపిస్తున్న తవ్వా శ్రీనివాసులు నెల్లూరు నగర జేసీస్ 33వ అధ్యక్షుడిగా మార్చి 3వ తేదీ ఆదివారం సాయంత్రం పదవీ బాధ్య తలు చేపట్టాడు. మహిళా విభాగం ఛైయిర్‌పర్సన్‌గా శ్రీమతి తవ్వా యోగ వల్లి కూడా అదేరోజు బాధ్యతలను చేపట్టారు.

ఎంతోకాలంగా జేసీస్ ద్వారా సేవాకార్యక్రమాలలో పాల్గొంటున్నప్పటికీ శ్రీనివాసులు పదవులకు దూరంగా వుండేవాడు. ఆయనకున్న పరిచయాలు, కార్యదక్షత, పట్టుదల సంస్థ అభివృద్ధికి దోహదపడగలవన్న గట్టి నమ్మకంతో జేసీస్ సభ్యులంతా పట్టుపట్టడంతో అధ్యక్ష స్థానాన్ని అలంకరించాడు.

జేసీస్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భార్గవి ఆటో మొబైల్స్ అధినేత కొండా నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఒంగోలు నుండి ప్రత్యేకంగా వచ్చిన బాలినేని ఆంజనేయులు విశిష్ఠ అతిథిగా పాల్గొన్నాడు. కార్యక్రమం ఆసాంతం ఆత్మీయ భరితంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు శీనయ్య గుణగణాలను వివరిస్తూ అనుకున్నది సాధించేవరకూ వదిలి పెట్టడని చెప్పారు. ఇలాంటి యువకుల నాయకత్వంలో సంస్థ మంచి సేవాకార్యక్రమాలతో ప్రజలలోకి వెళ్తుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ పత్రికల అడ్వర్టైజింగ్ విభాగాల ప్రతినిధులు, పత్రికా కార్యాలయ సిబ్బంది, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొని శ్రీనివాసులుని అభినందించారు.

సంస్థ కార్యదర్శి కె.వి.సురేష్‌బాబు, కోశాధికారి యం.సతీష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై ఇంతపెద్ద బాధ్యతలను పెట్టిన సంస్థ సభ్యుల సహకారంతో సంస్థ అభివృద్ధి కోసం పనిచేస్తానని చెప్పారు.

శీనయ్యకు ఓపిక ఎక్కువ, సహనం కూడా జాస్తే. ఇలాంటి లక్షణాలు కలిగినవాళ్లు సేవాసంస్థలకు మంచి గుర్తింపు తేగలరు. ఇన్నాళ్లు స్తబ్దుగా వున్న "జేసీస్" శ్రీనివాసులు అధ్యక్షతన మంచి పురోగతిని సాధించాలని ఆకాంక్షిస్తూ "లాయర్" అభినందనలు.

PDF Compressor Free Version





# వాయిదాల పాటలో... 'ఇందిరమ్మబాట'

### సీఎం పర్యటన ప్రచారం అధికారులకు హైరానా మిగిల్చింది

## వినాయకుడి వివాహంలా కిరణ్ పర్యటన

**ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి జిల్లా పర్యటన ఇప్పటికి ఐదుసార్లు వాయిదా పడింది. ఆయన వస్తున్నాడని చెప్పి అధికారులు హైరానా పడడం, పోలీసులు ట్రయల్ కాన్వాయ్‌ని నిర్వహించడం తప్పించి ఇంకే ఉపయోగం లేకుండాపోయింది. పర్యటన ఇన్నిసార్లు వాయిదా పడడంతో జనం ఆదిగోపులి అనే కథను గుర్తు చేసుకుంటున్నారు. ఈసారి సీఎం పర్యటన నిజంగా ఖరారై నిజంగా వచ్చినా కూడా జనం నమ్మే పరిస్థితి లేదు.**

ఎప్పటికప్పుడు సీఎం వస్తారనడం, అది వాయిదా పడడం జరుగుతూ వస్తుంది. చివరాఖరకు 7, 8, 9తేదీలలో కిరణ్ 'ఇందిరమ్మబాట' ఖరారైందన్నారు. నెల్లూరులో రోడ్లను ఎంతో అందంగా ముస్తాబు చేసారు. నెల్లూరు పెద్దాసుపత్రిలో వైద్యకళాశాల నిర్మాణానికి శంకుస్థాపన కోసం పొడవాటి పైలాన్ కూడా నిర్మించారు. పెద్దాసుపత్రి గోడలకు సున్నం కొట్టించారు. కాలిపోయిన చోట స్తంభాలకు కొత్త లైట్లు బిగించారు. సీఎం వస్తున్నాడని చెప్పి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ వంటి ఉన్నతాధికారులు తమ పనులను మానుకుని ఆయన పర్యటన ఏర్పాట్ల కోసం తెగ తిరిగారు. ఒక్క నెల్లూరులోనే కాదు... ఆత్మకూరు, వెంకటగిరి, కోవూరు, గూడూరు నియోజకవర్గాలలో కూడా సీఎం పర్యటన వుందని చెప్పడంతో అక్కడా ఏర్పాట్లు చేసారు. కాని ఈసారి కూడా ఆయన పర్యటన రద్దు కావడంతో అధికారులకు ఓపిక చచ్చిపోయింది. ఇంకోసారి సీఎం వస్తున్నాడంటే.. వస్తే రానీయండిలే, వచ్చి చూసుకుని పోతాడు అని అనేటట్లున్నారు.




# కొమ్మికి పుండు పెడుతున్నారు

**వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఏ నాయకుడినీ ప్రశాంతంగా వుండనీయడం లేదు మేకపాటి సోదరులు. జగన్ నుండి జిల్లా పార్టీని మొత్తంగా అగ్రిమెంట్ చేసుకున్నట్లుగా వుంది వాళ్ల వ్యవహారం. మేము, మా మనుషులు తప్పితే పార్టీలో ఇంకెవరూ వుండడానికి వీల్లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.**

నెల్లూరు నగరం, రూరల్, కావలి, సర్వేపల్లి, సూళ్లూరుపేట, ఆత్మకూరు నియోజకవర్గాలలో బాగా కలబెట్టి పార్టీని కలగూరగంప చేసిపెట్టారు. ఆత్మకూరులో కొమ్మి లక్ష్మయ్యనాయుడు బలమైన నాయకుడనుకుంటే, ఆయన తమకెక్కడ పుండు అవుతాడోనని తాటాకులు కట్టి వెంకటగిరికి తరిమారు. వెంకటగిరిని కొమ్మికే ఖరారు చేసారని కూడా తెలిసింది. అయితే కొమ్మి అక్కడకు వెళ్లినా ప్రశాంతంగా వుండనీయడం లేదు. కొమ్మికి అక్కడా పుల్లలు పెట్టడం మొదలుపెట్టారు. కొమ్మికి ప్రత్యామ్నాయంగా డాక్టర్ సాయిమురళిని మేకపాటి సోదరులు తమ అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్లు తెలుస్తుంది. సాయిమురళి గతంలో వెంకటగిరి తెలుగుదేశం టిక్కెట్ కోసం ప్రయత్నించి వున్నాడు. ఇప్పుడు జగన్ గాలి బలంగా వుంది కాబట్టి ఈ ఊపులో అయితే ఎమ్మెల్యే కావచ్చనుకుంటున్నట్లున్నాడు.

జగన్ గాలి వుంది కాబట్టి ఎవరికి సీటిప్పించుకున్నా గెలిచేస్తారనే ధీమాలో మేకపాటి సోదరులున్నట్లున్నారు. జగన్ గాలి ఒకసారి పనిచేస్తుంది. స్థిరమైన రాజకీయాలు చేయాలంటే, పార్టీ ప్రతి నియోజకవర్గంలోనూ స్థిరపడాలంటే పార్టీకి ప్రజలతో సంబంధాలుండే నాయకులు అవసరం. ఆ సంగతిని మేకపాటి బ్రదర్స్ విస్మరిస్తున్నట్లున్నారు.

# అలుముకుంటున్న.. చీకట్లు



### ● ముమ్ముందింకా అగచాట్లు

**కోతలు... ఒకటే కోతలు... వర్షాకాలం, ఎండాకాలం అనే తేడా లేదు... వేళాపాళా లేదు... ఎప్పుడుపడితే అప్పుడు కరెంట్ కోతలు... ఏడాది రోజులుగా రాష్ట్రంలో కరెంట్‌కోత లేని రోజంటూ లేకుండాపోయింది.**

వర్షాకాలంలో కోతలు, చలికాలంలోనూ కోతలు. కరెంట్ వాడకం తక్కువగా వుండే ఈ రెండు సీజన్‌లలోనే కరెంట్ కోతలు తీవ్రంగా వుంటే, ఇక కరెంట్ ఉత్పత్తి తక్కువగా వినియోగం ఎక్కువగా వుండే ఎండాకాలంలో కోతలు ఇంకెంత దారుణంగా వుండబోతున్నాయి? అదిగో ఎండాకాలం... సెగ అప్పుడే మొదలైంది. పల్లెటూర్లలో 12గంటలు, మండల కేంద్రాల్లో 8గంటలు, పట్టణాల్లో 6గంటలు, నెల్లూరు నగరంలో 4గంటలు... గ్రామాలలో అయితే పగలంతా కరెంట్ వుండడం లేదు. రాత్రిళ్లు కరెంట్ ఇచ్చినా మళ్లీ ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. పంట చేతికొస్తున్న సమయంలో కరెంట్ కోతలు తీవ్రం కావడంతో రైతులు పడుతున్న ఇబ్బంది అంతా ఇంతా కాదు. నీళ్లు లేక చేతికొచ్చిన (మిగతా 5వ పేజీలో)



*విశాలమైన తరగతి గదులు... అంతకంటే విశాలమైన ల్యాబ్‌లు... సుశిక్షితులైన అధ్యాపకులు... క్రీడా మైదానం... ఆహ్లాదకరమైన వాతావరణం... ప్రభుత్వ లేదా ఎయిడెడ్ జూనియర్ కాలేజీలు ఈ వాతావరణంలో వుంటాయి. సమాజంలో రియల్‌మార్కెట్ సంస్కృతి రాకముందు ఎందరో దాతలు మంచి మనసుతో దానం చేసిన విశాలమైన స్థలాలలో ఎన్నో జూనియర్ కాలేజీలను నిర్మించి, వాటిలో అన్ని రకాల వసతులు సమకూర్చడం జరిగింది.*

### సర్కార్ చదువంటే...

# అధికారులకూ అలుసేనా?

## ✷ ప్రైవేట్‌పై మోజు... ప్రభుత్వ విద్యకు బూజు

నెల్లూరుజిల్లాలోని కొన్ని జూనియర్ కళాశాలల్లో పది, పదిహేనేళ్ల క్రితం సీటు దొరకాలన్నా చాలా కష్టంగా వుండేది. సీటు కోసం పైరవీలు, సిఫార్సులు బలంగా వుండేవి.

మరిప్పుడు... ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సీట్లు అడిగే వాళ్లే లేకుండా పోయారు. సర్కార్ కాలేజీ అంటే విద్యార్థులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా నామోషీగా ఫీలవుతున్నారు. కార్పొరేట్ కాలేజీల్లో చదివితేనే వారిచేత బాగా తోమించుకుంటేనే చదువు బాగా వంటపడుతుందనే భ్రమల్లో వున్నారు. కాబట్టే విశాలమైన ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు పోకుండా కమర్షియల్ కాంప్లెక్స్‌లాంటి కార్పొరేట్ కాలేజీలలో చేరుతూ బాత్రూం అంత వుండే తరగతి గదుల్లో నేటితరం చదువులు వెలగబెడుతున్నారు.

కార్పొరేట్ ఫోబియా కేవలం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లోనే వుందంటే ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. కాని ప్రభుత్వ ఉన్నతాధికారులుగా వుంటూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన వాళ్లే దానిని వదిలేసి కార్పొరేట్ విద్యకు రెడ్‌కార్పెట్ పరుస్తుండడం విచారకరం.

పేదవిద్యార్థులకు మంచివిద్యను అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ 'సరస్వతినిధి'ని పెట్టారు. ఈ నిధికి విరాళాలు కూడా భారీగానే వచ్చాయి. అంతా బాగానే వుంది. ఈ నిధి మీద వచ్చే వడ్డీతో ప్రతి ఏటా కొంతమంది ప్రతిభావంతులైన పేదవిద్యార్థులను కార్పొరేట్ కాలేజీలలో చేర్పిస్తామని కలెక్టరే స్వయంగా ప్రకటించారు. అంటే ప్రభుత్వ కాలేజీలు దండగమాలినవని ఆయన చెప్పకనే చెప్పారు. ఉన్నతాధికారులే కార్పొరేట్ విద్యను డబ్బుకట్టి మరీ ప్రోత్సహిస్తుంటే, ఆ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా మారుతుంటే ఇక సామాన్య తల్లిదండ్రులు మాత్రం తమ బిడ్డలను సర్కార్ కాలేజీలలో ఎందుకు చేర్పిస్తారు.

తమిళనాడు రాష్ట్రంలో ఓ జిల్లా కలెక్టర్ తన కొడుకును ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఎందరో అధికారులకు ఆదర్శంగా నిలిచారు. కలెక్టర్ కొడుకు అక్కడ చేరినందువల్ల ఆ పాఠశాల బాగుపడింది. ధనవంతులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. ఇటీవల చిత్తూరుజిల్లాలో ఓ ఉన్నతాధికారి భార్య ప్రతిరోజూ ఓ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించేది.

మన జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ కూడా తక్కువేమీ కాదు. జలుబు, జ్వరం వచ్చినవాళ్లు కూడా నెల్లూరులో పెద్దాసుపత్రికి పోవాలంటే భయపడతారు. చిన్నరోగానికి కూడా ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి వేలు తగలేస్తుంటారు. అలాంటిది కలెక్టర్ శ్రీధర్ తన కొడుక్కి టాన్సిల్స్ శస్త్రచికిత్సను నెల్లూరులోని పెద్దాసుపత్రిలో చేయించి ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం పెంచారు. వైద్యం విషయంలో (మిగతా 5వ పేజీలో)




# శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానము

శ్రీకాళహస్తి - చిత్తూరుజిల్లా

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

తేది.05-03-13 నుండి
తేది.17-03-13 వరకు


భారత దేశమునందలి అనేక పుణ్య క్షేత్రములలో శ్రీకాళహస్తి మహాక్షేత్రము పరమ పవిత్రమైన ప్రసిద్ధ శివక్షేత్రము. ఇది దక్షిణ కైలాసముగాను, సద్యోముక్తి క్షేత్రముగాను ప్రసిద్ధి చెందినది. పంచభూత క్షేత్రములలో శ్రీకాళహస్తి వాయుక్షేత్రముగా ప్రసిద్ధినొందినది.

**శ్రీ స్వామివారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు**


**తేది 05-03-2013 నుండి 17-03-2013** వరకు అత్యంత వైభవముగా జరుపబడును.

| | | | |
|---|---|---|---|
| 10-3-2013 | మహా శివరాత్రి<br>రా॥ 9.00 గం.లకు నంది సేవ | 11-3-2013 | ఉ॥ 3.00గం.లకు లింగోద్భవము<br>ఉ॥ 9.30గం.లకు రథోత్సవము<br>రా॥ 8.00 గం.లకు తెప్పోత్సవము |
| 12-3-2013 | శ్రీ స్వామివార్ల కళ్యాణోత్సవము | | |
| 14-3-2013 | గిరి ప్రదక్షిణము | | |

పై ఉత్సవముల యందు ప్రఖ్యాతిగాంచిన మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్.పి.శైలజ, సత్యం, లారెన్స్ - డ్యాన్స్ మాస్టరు, కోటి - సంగీత దర్శకులు, రామకృష్ణ తదితర వారిచే భక్తి విభావరి, భరతనాట్యం కార్యక్రమములు మరియు శ్రీ గరికపాటి నరసింహారావు గారిచే ఆధ్యాత్మిక ఉపన్యాసములు ఏర్పాటు చేయబడినవి. భక్తులెల్లరు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించి కృపా కటాక్షములు పొందుదురుగాక. దేవస్థానములో వివిధ విరాళముల పథకములకు విరాళములు ఇవ్వవలసినదిగా భక్తులను కోరడమైనది. పై బ్రహ్మోత్సవముల సందర్భంగా ఏ విధమైన ఆర్జితసేవలు జరుపబడవు. రాహుకేతు పూజలు మహాశివరాత్రి రోజున తప్ప మిగిలిన అన్ని రోజుల యందు యథావిధిగా జరుపబడును.



మహాశివరాత్రి రోజున రాత్రి 10.00గం.ల నుండి ఉదయం 5.00 గం.ల వరకు సర్వదర్శనము లేదు. వివరములకు 08578 - 222240. సెల్ నెం. 9949491764(పి.ఆర్.ఓ), 9989908382 మరియు email: eo_srikalahasthi@yahoo.co.in



బి.గోపాలకృష్ణారెడ్డి
శాసనసభ్యులు

ఎ.శ్రీరామచంద్రమూర్తి
కార్యనిర్వహణాధికారి

'రాహు కేతు పూజలు నిర్వహించుకోండి. సకల దోష నివారణ పొందండి'

PDF Compressor Free Version






## సంస్కృతేగాని మతం కాదు

ఈమధ్య హిందూ మతోన్మాదం, హిందూ ఉగ్రవాదం అని రాజకీయ నాయకులు కొత్తకొత్త పేర్లు పెడుతున్నారు. హిందూత్వం అనేది సంస్కృతే కాని మతం కాదు. ఈ భూమ్మీద అన్నింటికంటే పురాతనమైన సంస్కృతి మనది. కాలక్రమంలో ఎన్నో మతాలు పుట్టాయి. అవన్నీ వచ్చాకనే హిందూ సంస్కృతిని మతంగా చూస్తున్నారు.

బి.సి.కె. ఆచారి, తెనాలి.

## దుబారా తగ్గించండి

కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరల కంటే కూడా ఈ మధ్యకాలంలో పెట్రోల్, డీజిల్ ధరలు రంచన్‌గా పెరుగుతున్నాయి. పెట్రోల్, డీజిల్ వినియోగం కూడా ఎక్కువగానే వుంటుంది. ముఖ్యంగా ఇంధన దుబారా ఎక్కువవుతుంది. ఒక్కో వివిపికి ఎస్కార్ట్‌గా వచ్చే కార్లకు అయ్యే ఇంధనం దండగ ఖర్చే. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును పెంచి వ్యక్తిగతంగా వాహనాలను వాడడం తగ్గిస్తే ఇంధనాన్ని పొదుపు చేయవచ్చు.

చెరుకుపల్లి కృష్ణారెడ్డి,
పాములూరు.

## ఆక్రమణలు రాకుండా చూడాలి

నెల్లూరులో జిఎన్‌టిరోడ్డును వేదాయపాలెం నుండి విస్తరిస్తూ వస్తున్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డును ఇప్పుడే విస్తరించడం అభినందనీయం. ఇప్పుడు ఈ రోడ్డు ఎంతో విశాలంగా కనిపిస్తుంది కూడా! అయితే రోడ్లు వేయగానే సరికాదు, వాటి పక్కన ఫుట్‌పాత్‌లు కట్టించేసి వేసిన రోడ్లు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి.

జి.ఎస్.రావు, నెల్లూరు.

## మోడీయే రావాలి

భారతదేశ భావిప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నిక కావాలి. వాజ్‌పేయి వంటి సుగుణాలు, అద్వానీ లాగా ధైర్యం వున్న నాయకుడు మోడీ. అన్ని విధాలా సమర్థుడు. ఆయన స్వతంత్ర ప్రధానిగా పోటీ చేస్తే హిందువులే కాదు ముస్లింలు, క్రైస్తవులు కూడా ఓట్లేస్తారు. ఆయన అభివృద్ధికే ప్రాధాన్యత నిస్తాడు. ఓటు బ్యాంకు రాజకీయాలు ఆయనకు పడవు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## 'ప్రభా'తం

దేశ హితం కోసం మతాన్ని, కులాన్ని పక్కన పెట్టడంలో తప్పులేదు. వ్యక్తిగత ప్రయోజనాలకంటే గ్రామప్రయోజనాలు, గ్రామం కంటే జిల్లా, జిల్లా ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్రం కంటే జాతీయ ప్రయోజనాలు... ప్రాధాన్యత క్రమం ఇది. దేశాభివృద్ధి కోసం, జాతీయ ప్రయోజనాల కోసం మత విద్వేషాలను గాని, వ్యక్తిగత ప్రయోజనాలను గాని తోసిపుచ్చడంలో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. కాని ఫలానా పని చేస్తే ఉండే ఉపయోగం కంటే వచ్చే అనర్థమే ఎక్కువని తెలిసినప్పుడు కూడా మొండిగా అదే పనిని పూర్తిచేయాలనే పంతం ఎందుకు? కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వానికి చాలామంది మేధావులు సంధిస్తున్న ప్రశ్న ఇది!

భారత్, శ్రీలంకల మధ్య సేతుసముద్రం ప్రాజెక్ట్ సరికాదంటూ ఆర్.కె.పచౌరి ఇచ్చిన నివేదికను కేంద్రప్రభుత్వం నిర్ధ్వందంగా తోసిపుచ్చింది. పచౌరి కమిటీ తన నివేదికలో ఈ ప్రాజెక్ట్ వల్ల ఉపయోగాలకంటే నష్టాలే ఎక్కువని స్పష్టంగా పేర్కొంది. అయినా మన యూపీఏ ప్రభుత్వ పెద్దలకు ఆ విషయం తలకెక్కడం లేదు. దేశంలో పరిష్కరించాల్సిన సమస్యలు ఎన్నో వుండగా, వాటన్నింటిని పక్కనపెట్టి చాలా అర్జంట్‌గా సేతుసముద్రం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే పట్టుదలతో వున్నారు. అందుకనే ఈ దేశ సంస్కృతిని, కోట్లాదిమంది ప్రజల విశ్వాసాన్ని సైతం పణంగా పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం వెనుకాడడం లేదు. భారతీయ సంస్కృతికి, సుపరిపాలనకు ఆదర్శపురుషుడుగా భావించే శ్రీరామ చంద్రుడిని సైతం ఒక అభూత కల్పనగా కేంద్రం కోర్టుకు చూపించి ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరచింది.



### ఏమి 'సేతు'రామా!

ఆర్థికంగా పెద్ద ప్రయోజనం లేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నా.. దీనిని కూలిస్తే పర్యావరణానికి పెనుముప్పు తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా.. రామసేతును కూల్చివేసి సేతు సముద్రం ప్రాజెక్టుతో కరుణానిధిని ప్రసన్నం చేసుకోవడానికి యూపిఏ ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లుగా కనిపిస్తుంది.

త్రేతాయుగంలో రావణుడు అపహరించిన సీత కోసం అన్వేషిస్తూ రాముడు, ఆయన సైన్యం రామేశ్వరం వద్ద నుండి లంకకు వారధి నిర్మించిందని రామాయణంలో చదివాం. కాలక్రమంలో 'నాసా' ఉపగ్రహాలు తీసిన చిత్రాలలో నిజంగా ఇక్కడ రాతివంతెన వుందనే విషయం బయటపడింది. కొన్ని వేలసంవత్సరాల క్రితమే గ్రంథాలలో ఇక్కడ రాతి వంతెన నిర్మించినట్లు వ్రాసివుండడం, ఈ ఆధునిక కాలంలో అక్కడ వంతెన వుందని తేలడంతో దీనిని రాముడు నిర్మించిన వంతెనగానే ప్రజలు నమ్ముతున్నారు. ఇప్పుడు దీనిని ఆడమ్స్‌బ్రిడ్జిగా చెప్తున్నారు. ఈ వంతెనలోని రాళ్లను సైతం పరీక్షించి శాస్త్రవేత్తలు వీటిని అరుదైన జాతిరాళ్లుగా నిర్ధారించారు. కాబట్టి ఇది రాముడు నిర్మించిన వారధేనని కోట్లాదిమంది హిందువులు నమ్ముతున్నారు. రామసేతును కూల్చడాన్ని కోట్లాదిమంది హిందువులతో పాటు ప్రధానప్రతిపక్షం బీజేపీ, తమిళనాడులోని జయలలిత సర్కార్ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కోట్లాదిమంది విశ్వాసాలతో ముడిపడ్డ రామసేతు వారధికి నష్టం కలిగించకుండా సేతుసముద్రం ప్రాజెక్ట్‌కు ప్రత్యామ్నాయం ఆలోచించాలని 2008లోనే సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని సూచించింది. సుప్రీం సూచన మేరకే కేంద్రం ఆర్.కె.పచౌరి సారథ్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. యూపీఏ ఏర్పాటుచేసిన కమిటీయే సేతుసముద్రం ప్రాజెక్ట్ వద్దని చెబితే, ఆ కమిటీ మాటనే యూపీఏ పెద్దలు చీపురుపుల్ల లాగా తీసిపారేసారు. దీనినిబట్టి రామసేతును కూల్చడానికే కేంద్రప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లుగా తెలుస్తుంది. రాముడు ఎవరు? ఆయన ఏ ఇంజనీరింగ్ కాలేజీలో పట్టాపొందాడు అంటూ గుడ్డి ప్రశ్నలు వేసి కళ్ళున్న కబోదిలా వ్యవహరించిన డిఎంకె నాయకుడు కరుణానిధి ఒత్తిడిమేరకే కేంద్రప్రభుత్వం ఈ విషయంలో గుడ్డెద్దుచేలో పడ్డట్టుగా వ్యవహరిస్తుంది.

మత విశ్వాసాలను పక్కనపెడితే అర్జంట్‌గా సేతుసముద్రం ప్రాజెక్ట్ పూర్తి చేస్తే వచ్చే ఉపయోగాలు కూడా అంతంత మాత్రమే. సేతు ప్రాజెక్ట్ పూర్తయితే విదేశాల నుండి మన దేశానికి వచ్చే నౌకలకు 424నాటికల్ మైళ్ళు(780కిలోమీటర్లు) దూరం తగ్గి, 30గంటల కాలం ఆదా అవుతుంది. విదేశాల నుండి వచ్చే నౌకలు శ్రీలంక చుట్టూ తిరిగి మన దేశానికి రావాల్సిన అవసరం వుండదు. ఈ మార్గం ద్వారా ఏటా 3వేల నౌకలు వస్తాయని, వందల కోట్ల ఆదాయం పెరుగుతుందని షిప్పింగ్ కార్పొరేషన్ అంచనా! వివిధన్యాయపరమైన సమస్యల మూలంగా కాలవ్యవధి కారణంగా సేతుసముద్రం ప్రాజెక్ట్ వ్యయ అంచనా 24,700కోట్ల నుండి 45వేల కోట్లకు చేరింది. అయితే ఇంత ఖర్చు చేసినా సేతు సముద్రం ప్రాజెక్ట్ గుండా 32000 డిడబ్ల్యూటికి మించిన రవాణా నౌకలు వెళ్లలేవు. ప్రస్తుతం అన్ని దేశాలు కూడా 60వేల డిడబ్ల్యూటి(డెడ్‌వెయిట్ టన్నేజ్) నౌకలనే ఉపయోగిస్తున్నాయి. ఈ నౌకలు రావడానికి వీల్లేనప్పుడు ఇప్పుడు కాకున్నా భవిష్యత్‌లో ఈ ప్రాజెక్ట్ వల్ల పెద్ద లాభముండదు.

ఇక రామసేతుకు నష్టం కలిగిస్తే సముద్రగర్భంలోని అరుదైన జీవ, వృక్షజాతులు అంతరిస్తాయి. సముద్రంలో కాలుష్యంపెరిగి తీరప్రాంతాలపై ఆ ప్రభావం పడుతుంది. నీటిలో ఆమ్లీకరణ పెరుగుతుంది. ముఖ్యంగా 2004లో వచ్చిన సునామీని రామసేతు బలంగా అడ్డుకుంది. శాస్త్రవేత్తలే దీనిని నిర్ధారించారు. పర్యవసానాలను ఆలోచించకుండా కేంద్రం గుడ్డిగా రామసేతను కూల్చాలని చూస్తే అది మన వేలుతో మన కన్ను పొడుచుకోవడమే అవుతుంది.

ఓటుబ్యాంకు రాజకీయా లపై తెగ మమకారం చూపే కాంగ్రెస్ ప్రభుత్వానికి మెజార్టీలైన హిందువుల మనోభా వాలతో ఆట ఆడుకోవడం.తమాషాగా మారింది! ఇదే రామసేతు వారధి ఇంకో మతానికి సంబంధించిన విశ్వాసాలతో ముడిపడివుంటే యూపిఏ సర్కార్ దీన్ని కూలదోయడానికి అంతగా సాహసించేదా? హిందువులు తిరగబడేదాక యూపిఏ ఇలాంటి నిర్వాకాలను వెలగబెట్టేటట్లుంది. ఇప్పటికైనా రామసేతు విషయంలో మూర్ఖత్వం వదులుకుంటే మంచిది.

## 'అంతర్'జాతీయం

- బ్రిటన్ రాణి ఎలిజబెత్ స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. ఈ కారణంగా ఆమె అధికార పర్యటనలు రద్దయ్యాయి.
- బంగ్లాదేశ్‌లో మానవత్వానికే మచ్చగా నిలిచిన నేరాలలో జమాతే ఇస్లామి నేత దిలావర్ హుస్సేన్ సయ్యద్‌కి ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో జరిగిన అల్లర్లలో 50మందికి పైగా మరణించారు. హిందువుల ఇళ్లపై, దేవాలయాలపై జమాతే ఇస్లామీ కార్యకర్తలు దాడులు చేసారు.
- 2014లో బీజేపీయే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా ఢిల్లీలో జరిగిన పార్టీ జాతీయ మండలి సమావేశంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ రాముడు చేతిలో రావణుడు, కృష్ణుడు చేతిలో కంసుడు, ఒబామా చేతిలో ఒసామా చచ్చినట్లే ప్రజల చేతిలో కాంగ్రెస్ చావడం ఖాయమన్నారు.
- భారత రాష్ట్రపతిగా ప్రణబ్‌ముఖర్జీ తొలి విదేశీ పర్యటన మార్చి 3వ తేదీ బంగ్లాదేశ్‌లో మొదలైంది. మూడురోజుల పాటు ఆయన బంగ్లాదేశ్‌లో పర్యటించారు. ఢాకాలోని బంగ్లా విముక్తి ఉద్యమంలో అమరులైన వారి స్మారక నిర్మాణం వద్ద ఆయన నివాళులర్పించారు.
- కేంద్రమంత్రుల ప్రయాణఖర్చులకు కేంద్రం 2013-14 బడ్జెట్‌లో 270.05కోట్లు కేటాయించింది. వివిఐపిల రక్షణ బాధ్యతలు చూసే ఎస్‌పిజికి 386.27కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు.
- భారత్-ఆస్ట్రేలియాల మధ్య హైదరాబాద్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 135పరుగుల తేడాతో విజయం సాధించింది.
- సోమవారం పంజాబ్ రాష్ట్రం జలంధర్ జిల్లా జహీరా గ్రామం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును స్కూల్ వ్యాన్ ఢీకొన్న దుర్ఘటనలో 12మంది చిన్నారులు మృతిచెందారు.
- సోనియాగాంధీ కుమార్తె ప్రియాంక గాంధీకి 4వ తేదీ ఢిల్లీలోని గంగారాం ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేసి పిత్తాశయంలో రాళ్లను తొలగించారు. ఆమె ఆరోగ్యం బాగుందని వైద్యులు తెలిపారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం. - చీఫ్‌జస్టిస్ అల్తమస్ కబీర్.
వ్యాఖ్య :- *మర్యాదరామన్న పద్ధతన్నమాట.*

వార్త :- టీడీపీని చంద్రబాబే సమాధి చేస్తారు. - లక్ష్మీపార్వతి.
వ్యాఖ్య :- *అది కూడా పాలరాతి సమాధి...!*

వార్త :- అవసరమైతే అవిశ్వాసం. - చంద్రబాబు.
వ్యాఖ్య :- *కాంగ్రెస్‌కు అవసరమైతేనా?*

వార్త :- రైతు మళ్లీ రాజయ్యేరోజులు వస్తాయి. - షర్మిల.
వ్యాఖ్య :- *రాజు కాకున్నా ఫర్వాలేదు... బూజుపట్టకుంటే చాలు.*

వార్త :- వచ్చే జన్మంటూ వుంటే విలేకరినవుతా. - అమితాబ్.
వ్యాఖ్య :- *అప్పటికి విలేకరిగా ఎందుకు వున్నామురా అనుకునే పరిస్థితులు వస్తాయి.*

వార్త :- పేలుళ్లకు మతం రంగులేయకండి. - అసదుద్దీన్.
వ్యాఖ్య :- *ప్రజలకు వేస్తే చాలా!*

వార్త :- కాంగ్రెస్ పోతేనే సురాజ్యం. - నరేంద్ర మోడీ.
వ్యాఖ్య :- *పోకుంటే కుటుంబరాజ్యమా!*

వార్త :- వ్యవసాయాన్ని 'ఐటీ'లా చేస్తా. - చంద్రబాబు.
వ్యాఖ్య :- *అలా చేసారనే రైతులు ఒకసారి వాతలు పెట్టారు మీకు.*

వార్త :- మోడీకి జాతీయస్థాయి లేదు. - కాంగ్రెస్.
వ్యాఖ్య :- *ఆ స్థాయి కుంభకోణాలు వేయలేదనా?*

వార్త :- భూముల్ని కాపాడకపోతే అన్నం కూడా దొరకదు. - జస్టిస్ ఈశ్వరయ్య.
వ్యాఖ్య :- *ఆ తర్వాత పచ్చనోట్లు తిని బతకాల్సిందే!*

వార్త :- దోశ వేసినంత తేలిగ్గాదు. - తెలంగాణపై వయలార్ రవి వ్యాఖ్య.
వ్యాఖ్య :- *దోశపిండి రుబ్బినంత కష్టమంటారా?*

వార్త :- టీచర్ల పనితీరు ఆశాజనకంగా లేదు. - మంత్రి శైలజానాథ్.
వ్యాఖ్య :- *ప్రభుత్వ పనితీరు బాగుంటే కదా?*

# హర్షణీయతకు నోచుకోని సాదాసీదా బడ్జెట్

ఎన్నో ఆశలతో వరాలజల్లుగా ఎన్నికల బడ్జెట్‌ను ఆశించిన జనావళికి ఎలాంటి తాయిలాలు అందించకనే మొండి చేయి చూపాడు కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం. 2013-14 ఆర్థిక సంవత్సరానికిగాను మగ, ఆడ తేడా లేకుండా 2లక్షల ఆదాయం వరకు గల్గిన ఆదాయ వర్గాలు టాక్స్ పరిధిలోకి రారని గత సంవత్సర బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ద్రవ్యోల్బణం కారణంగా ఈ పరిమితిని పెంచుతారని అందరూ ఊహించారు. అందరి ఊహల్ని తలక్రిందులు చేస్తూ అయిదులక్షల రూపాయలులోపు ఉన్న ఆదాయవర్గాలకు కేవలం ఒక రెండువేలు మినహాయింపు మాత్రం ప్రకటించాడు ఆర్థికమంత్రి. దీంతో ఓ వ్యక్తి 2,20,000/- వరకు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరంలేదు. ఇంత చిన్న మినహాయింపుతో సరిపెట్టడం ఎంతైనా గర్హనీయం

అధిక ఆదాయవర్గాలపైన ప్రభుత్వం గురిపెట్టి టాక్స్ వసూలు బాణం సంధించింది. ఒక కోటి దాటిన ఆదాయవర్గాలు పదిశాతం సర్‌చార్జి చెల్లించేలా ఆదేశించింది.

తొలిసారిగా ఇల్లుకట్టి ఆ ఇల్లు 40 లక్షల రూపాయలలోపు ఉన్న వ్యక్తులకు బ్యాంకు వడ్డీలో ఒక లక్ష రాయితీని పెంచడం జరిగింది.

కొత్త సెక్షన్ 80ఇఇ క్రింద ఇప్పటి వరకు ఉన్న రూ.1,50,000లు మినహాయింపుతో బాటు మరో లక్షరూపాయల అదనపు మినహాయింపును ప్రకటించి కొత్తగా ఇల్లు కట్టే వారిపై తన ఔదార్యాన్ని చాటిచెప్పాడు చిదంబరం. అయితే ఇంటి కోసం పొందే ఋణసదుపాయం 25 లక్షలకు మించకూడదు.

రియల్‌ఎస్టేట్ రంగంపై దృష్టిసారించిన ప్రభుత్వం స్థిరాస్థి విక్రయదారుల నుంచి ఆదాయపు పన్ను వసూలు కోసం సరికొత్త చర్యలకు శ్రీకారం చుట్టింది. కొత్త సెక్షను 194-1ఏను ఆదాయపుపన్ను చట్టంలోకి ప్రతిపాదించింది. దీనిప్రకారం 50లక్షలపైన ఆస్తిని అమ్మకం జరిపిన వ్యక్తి వద్ద ఒక శాతం సొమ్మును ప్రభుత్వ ఖజానాలోకి 'టిడిఎస్' రూపంలో జమ చేయాల్సి ఉంటుంది. అంటే సదరు అమ్మకాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే అవుతుంది. దాంతో 50లక్షల పైబడిన స్థిరాస్థి అమ్మకందారులు ఆదాయపు పన్ను చెల్లించకుండా తప్పించుకోలేని స్థితిని కల్పించింది ప్రభుత్వం. దీనివల్ల ఆస్థి కొనుగోలుదారులపై టిడిఎస్ బాధ్యత పడ్తుంది. అలాగే వ్యవసాయభూమి అమ్మకం ట్యాక్స్ పరిధిలో రాదు. ఏది వ్యవసాయ భూమో ఏది కాదో అనే నిర్వచనాన్ని సైతం మార్చి రియల్టర్లపైనా వ్యవసాయభూమి అమ్మకందార్లపైనా పన్నుపోటు ప్రారంభించాడు ఆర్థిక మంత్రి చిదంబరం. నిన్నటి వరకు 8కిలో మీటర్ల లోపు 10,000వేల జనాభా ఉన్న ప్రాంతంలోని వ్యవసాయభూమి అమ్మకంపై క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పడేది కాదు. దాన్ని సవరించి పట్టణాలకు అంటే మున్సిపాలిటీకి రెండు కిలోమీటర్లలోపు పదివేల నుండి లక్ష జనాభా వరకు ఉన్న భూమిని వ్యవసాయ భూమిగా పరిగణించరు. అలాంటి భూమిని అమ్మితే ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అలాగే 6కిలోమీటర్లలోపు లక్ష నుంచి పదిలక్షల మధ్యగల జనాభా ప్రాంతంలో



చిన్ని శ్రావణ్‌కుమార్
చార్టర్డ్ అకౌంటెంట్

అయినా అక్కడ నెలకొన్న భూమిపైనా పన్నుపోటు ప్రతి పాదింపబడింది.

పన్ను చెల్లించకుండా ఇన్‌కంటాక్సు రిటర్ను దాఖలుచేసే వారిపై ప్రభుత్వం దృష్టిపెట్టి అలా దాఖలు చేసే రిటర్ను తొలిసారిగా అది తప్పుడు రిటర్నుగా పరిగణించేలా చట్టాన్ని మార్చారు. రిటర్ను దాఖలుచేసేటప్పుడు పన్నుకట్టకపోయినా దాంతో బాటు కట్టాల్సిన వడ్డీ కట్టకపోయినా అది లోపభూయిష్టంగా పరిగణించి దాన్ని చెల్లనిదిగా తీర్మానిస్తారు. ట్యాక్స్ కట్టకుండా రిటర్నుదాఖలు చేసే వారిపై కొరడా విధించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించడం శుభ పరిణామం.

సేవాపన్ను పేర ప్రభుత్వం పన్నులు విధించడం పరిపాటైంది. రానురాను సేవాపన్ను విస్తృత రూపంలో వసూళ్ళు సాగిస్తున్నది. ఇక మీదట ఏర్‌కండిషన్డ్ భోజనశాలలపై సేవాపన్ను విధించింది ప్రభుత్వం.

. మామూలుగా ప్రభుత్వ లావాదేవీలకు పోస్టాఫీసును ఆశ్రయిస్తారు. ఈ బడ్జెట్‌లో మాత్రం ఇక మీదట అంగీకారం పొందిన కొరియర్ సర్వీసుల్ని కూడా అనుమతిస్తున్నట్లు చెప్పాడు చిదంబరం దీంతో పోస్టాఫీసు సేవలపట్ల తన అసంతృప్తితో బాటు కొరియర్ల పట్ల నమ్మకాన్నీ వ్యక్త పరచినట్లయింది. ఇలా కాకుండా పోస్టాఫీసు ప్రక్షాళనకు సుగమంచేసి ఉంటే బాగుండేది. దాన్ని కొరియర్ సర్వీసులా పరుగెత్తించడానికి మార్గన్వేషణ ప్రకటించి ఉంటే మరింత బాగుండేది.

విలాసవంతమైన కార్లు విదేశాల నుంచి దిగుమతి చేసుకొంటున్న ధనవంతుల నుంచి మరింత ఆదాయాన్ని ప్రోదిచేసే ఉద్దేశ్యంతో చిదంబరం వాటిపై దిగుమతి సుంకం వందశాతం పెంచాడు. దాంతో ఈ కార్ల ద్వారా ప్రభుత్వానికి మరింత ఆదాయం చేకూరనుంది.

జాతీయ పిల్లల నిధికి ఇచ్చే విరాళాలకు ఇది వరలో 80జి సెక్షను క్రింద కేవలం సగం మాత్రమే రాయితీ ఇవ్వబడేది. ఒక్కసారిగా పిల్లలపై పుట్టుకొచ్చిన ప్రేమతో ఇకపై ఈనిధి వందశాతం రాయితీకి నోచుకోనుంది.

నిజాయితీని అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటైపోయింది. మొన్నీ మధ్యలో ఋణమాఫీ జరిగితే ఇప్పుడు 2013లో మరో స్కీము ప్రవేశపెట్టి సేవాపన్ను ఎగవేత సొమ్మును అపరాధరుసుంలేని చెల్లింపును ప్రవేశపెట్టడం నిజాయితీకి నష్టి విరుపుగా పేర్కొనవచ్చు.

అత్యంత విలువైన టెక్నాలజీతో టాక్స్ చెల్లింపుదారులకు ఎన్నో విలువైన సేవలు అందిస్తున్నట్లు చెప్పుకొస్తున్న ఆర్థికమంత్రి ఆచరణలో మాత్రం వాటి అమలులో ఘోరంగా విఫలమయ్యారు. వేలకోట్ల రూపాయల రిఫండ్లను ఇవ్వకుండా కాలక్షేపం చేయడం ప్రజల్ని ఇబ్బందిపెట్టినట్లే కదా! ఎంత టెక్నాలజీ ఉంటే మాత్రం ఏంలాభం?

బ్యాంకుల్ని ఇన్సూరెన్స్ ఏజెంట్లుగా అంగీకరించడం ఋణగ్రహీతలకు చాలా ఇబ్బందికరమైన పరిణామం. ఇప్పటికే బ్యాంకులు తమ ఋణగ్రహీతలపై ఇన్సూరెన్స్ వేటును వేయడం మనం చూస్తున్నాం ఇక మీదట ఈ బాదుడు అధికంగా ఉండబోతుంది.

ఇలా అనేక అవాంఛనీయ అంశాలతో అల్పాదాయ వర్గాలకు ఎలాంటి ఊరట లేని సాదాసీదా బడ్జెట్‌గా 2013-14 బడ్జెట్ హర్షణీయతకు నోచుకోలేకపోయింది.

## రక్తపిశాచాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉగ్రవాదచర్యలు ఇంకో రూపంలో పాదు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోనే ఉగ్రవాదులు తయారవుతున్నారు. వాళ్లు అక్కడే ఉగ్రచర్యలకు ప్రణాళికలు రూపొందిస్తున్నారనడానికి ఇటీవల జరిగిన బాంబుపేలుళ్లే పెద్ద ఉదాహరణ. ఈ పేలుళ్లకు సంబంధమున్న రియాజ్ భత్కాల్, మక్బూల్, ఇమ్రాన్, రయీసుద్దీన్‌లు హైదరాబాద్‌తో సంబంధమున్నవాళ్లే! గతంలో జైలులో వున్న మక్బూల్‌కు గత ముఖ్యమంత్రి రోశయ్య హయాంలో క్షమాభిక్ష ప్రసాదించడం, అతను మళ్లీ బయటకొచ్చి ఉగ్రచర్యలకు పాల్పడడం చూస్తుంటే పాముకు పాపం అని పాలుపోయడం ఎంత అమాయకత్వమో అర్థం చేసుకోవచ్చు. గతంలో మక్బూల్‌కు క్షమాభిక్ష వెనుక ఒక రాజకీయ పార్టీ హస్తమున్నట్లు తెలుస్తుంది. 1989 మత ఘర్షణలలో ఏసిపి అధికారిని కాల్చిచంపిన ముజీబ్ అనే నేరస్థుడికి సైతం క్షమాభిక్ష పెట్టారు. తర్వాత అతను తీవ్రనేరాలకు పాల్పడుతూ దొరికాడు.

ఓటుబ్యాంకు రాజకీయాల కోణంలో నాయకులు చేస్తున్న తప్పులకు ప్రజలు బలవుతున్నారు. రాష్ట్ర రాజధాని అభివృద్ధిని బలిచేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. హైదరాబాద్‌లో అణువణువు గాలించి అక్కడ తిష్టవేసివున్న రక్తపిశాచాలను ఏరిపారేస్తేనే రాజధానిలో శాంతి, రాష్ట్రప్రజలకు మనశ్శాంతి వుంటుంది.

## అలుముకుంటున్న చీకట్లు

(3వ పేజీ తరువాయి)

పైరు నోటి దాకా రాకుండా ఎక్కడ పోతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పట్టణాలు, మండల కేంద్రాలలో కరెంట్ కోతల ప్రభావం పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలపై తీవ్రంగా పడుతుంది. అసలే ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా జరుగుతుండగా, కరెంట్ కోతలు మూలిగే నక్కమీద టెంకాయలు పడ్డట్లుగా మారాయి.

మార్చినెల మొదట్లోనే కోతలు ఇంత దారుణాతి దారుణంగా వుంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏంటనేది వూహించుకుంటేనే భయమేస్తుంది. ఈ నెలలోనే ఇంటర్, పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. అలాగే డిగ్రీ పరీక్షలు, వివిధ ఎంట్రన్స్‌టెస్ట్‌లు వుండబోతున్నాయి. పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ కావాలి. రాత్రివేళల్లో కరెంట్ కోతలు విధిస్తే విద్యార్థులకు ఇక్కట్లు తప్పవు. మొత్తానికి ఎండాకాలం మొదలు కాక ముందే కరెంట్ కోతలు జనానికి సినిమా కష్టాలు చూపిస్తున్నాయి.

## అలుసేనా?

(3వ పేజీ తరువాయి)

తన సొంత బిడ్డకే సర్కార్ వైద్యాన్ని నమ్మిన కలెక్టర్ విద్య విషయంలో అదే చొరవ చూపాలి. కార్పొరేట్ విద్యను వ్యతిరేకించ బల్లేదు. ప్రభుత్వ విద్యను పూర్తిగా పడిపోనీయకుండా చేస్తే చాలు. కార్పొరేట్ కాలేజీలకు పోసే డబ్బుతో ప్రభుత్వ కాలేజీలను బ్రతికిస్తే అదే పదివేలు.

## కయ్యం మొదలు

(మొదటిపేజీ తరువాయి)

యువత కోరుకుంటున్న దేశ నాయకత్వ లక్షణాలు ఆయనలో పుష్కలంగా వున్నాయి. ఈరోజు దేశానికి దృఢమైన, స్థిరమైన నాయకత్వం కావాలి. అవి మోడీలో వున్నాయని ప్రజలు నమ్ముతున్నారు. విమర్శకులకు ఆయనలో మతోన్మాది కనిపించినా రోడ్ల విస్తరణకు అడ్డుగా వున్న దేవాలయాలను సైతం కూలగొట్టించిన ప్రగతి సారధిగా చాలామంది ఆయనను భావిస్తారు. అభివృద్ధినే లక్ష్యంగా చేసుకున్న మోడీపై మతవాది అన్న ముద్ర ఎప్పుడో చిన్నదైపోయింది. దేశంలో ప్రజాభిప్రాయసేకరణ జరిపిన పలు సంస్థల సర్వేలు సైతం ప్రధానిరేస్‌లో మోడీయే ముందున్నాడనే విషయాన్ని బయటపెట్టాయి. గుజరాత్‌లో సీఎంగా మూడు సార్లు సక్సెస్ అయిన మోడీ దేశాభివృద్ధికి కూడా అదే ఫార్ములాను ప్రతిపాదిస్తూ తనంతటతాను ప్రధాని పోటీలోకి దూసుకొచ్చాడు. దేశంలో అన్నివైపుల నుండీ, ముఖ్యంగా యువత నుండి ఆదరణ అనూహ్యంగా లభిస్తున్న నేపథ్యంలో బీజేపీ సైతం ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలపక తప్పడం లేదు. మొన్న ఢిల్లీలో జరిగిన బీజేపీ జాతీయ మండలి సమావేశంలో అత్యధికులు మోడీ అభ్యర్థిత్వంవైపే మొగ్గుచూపారు. ఇటీవల ఢిల్లీలోని శ్రీరామ్ యూనివర్సిటీలో ప్రసంగించిన మోడీ జాతీయ రాజకీయాలను, అభివృద్ధిని గురించే ఎక్కువగా చర్చించారు. నిన్నటి ఢిల్లీ పార్టీ జాతీయ మండలి సమావేశంలో ఇందిరమ్మ కుటుంబంపై నేరుగా విమర్శలు చేయడం ద్వారా ప్రధాని రేసులో నేనున్నానే తన ఉద్దేశాన్ని చాటారు. బీజేపీ నుండి ప్రధాని అభ్యర్థిగా మోడీయే వుంటాడనేది నూటికి నూరుశాతం ఖాయమనుకోవచ్చు. కాకపోతే రాహుల్-నరేంద్ర మోడీల మధ్య వ్యత్యాసం ఒకటుంది. యూపిఏకు పూర్తి మెజార్టీ వస్తే మరో అభ్యంతరం లేకుండా రాహుల్ ప్రధాని అవుతాడు. మరి నరేంద్రమోడీ ప్రధాని కావాలంటే ఎన్డీఏకు పూర్తి మెజార్టీ కాదు. బీజేపీకొక్క దానికే పూర్తిమెజార్టీ రావాలి. ఎన్డీఏలోని దళ్(యు) వంటి భాగస్వామ్య పక్షాలు నరేంద్రమోడీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మోడీకి ఇదొక ప్రతిబంధకం కావచ్చు. అప్పుడు కొత్తపేర్లు తెరమీదకు రావచ్చు. యూపిఏకు సీట్లు వస్తే అవి రాహుల్ ప్రధాని కావడానికి ఉపయోగపడతాయి. కాని మోడీ ఇమేజ్‌తో బీజేపీకి పూర్తి మెజార్టీ రావాలి. అదెంతవరకు సాధ్యం?

## బాణాలు

(మొదటిపేజీ తరువాయి)

భారతీయ సంప్రదాయాలను అనుసరించసాగింది. రాజీవ్‌గాంధీ చనిపోయాక తన ఇద్దరు బిడ్డలను సైతం ఆమె క్రైస్తవంలోకి మార్చింది.

అయితే ప్రజాజీవనంలో వున్నారు కాబట్టి ఆ కుటుంబమెప్పుడూ బహిరంగ మతప్రచారాల జోలికి పోలేదు. ఎందుకంటే ఒక మతం పట్ల పక్షపాతం చూపిస్తున్నారనే భావం ప్రజలలో వస్తే మిగతా మతాల ప్రజలలో వారిపట్ల వ్యతిరేకభావం ఏర్పడే అవకాశం కూడా వుంది.

రాష్ట్రంలో వై.యస్.కుటుంబానికి ప్రజలలో మంచి ఆదరణ వుంది. మతాలకతీతంగా అందరూ ఆ కుటుంబాన్ని గౌరవిస్తున్నారు. గతంలో వై.యస్. కూడా తమ కుటుంబం మీద మతపరమైన ముద్ర పడకూడదని అన్ని మతాల ఆచారాలను పాటిస్తూ, గౌరవిస్తూవచ్చారు. దేవాలయాలు, మసీదులకు గ్యాప్‌లేకుండా తిరిగారు. ప్రజలలో తాను ఫలానా మతానికి చెందినవాడినన్న భావన లేకుండా చేశారు. ఆయన బహిరంగ మతప్రచారసభలకు పోయేవాడు కాదు. మతవిశ్వాసాలను ఒంటికి, ఇంటికి పరిమితం చేసుకుని అసలుసిసలైన ప్రజానాయకుడిగా ఎదిగాడు. కాని ఆ కుటుంబానికి చెందిన బ్రదర్ అనిల్‌కుమార్ చేస్తున్న ఉధృతమతప్రచారం మాత్రం కొన్ని వర్గాల ప్రజలలో అసంతృప్తిని కలిగిస్తుందని చెప్పక తప్పదు. ఇది ఇప్పుడు టీడీపీ, బీజేపీ వాళ్లకు అస్త్రమైంది. వై.యస్.కు అల్లుడైన బ్రదర్ అనిల్‌కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని మతం ముసుగులో ఆయన అక్రమాలకు పాల్పడుతున్నారంటూ తెలుగుదేశం, బీజేపీ నాయకులు తీవ్రస్థాయిలో దాడికి సిద్ధపడ్డారు. రక్షణ స్టీల్స్, మణికొండ భూములు, గనుల లీజులు వంటి వ్యవహారాలలో అనిల్ పాత్రపై ఆరోపణలు ముమ్మరం చేసారు. ఇంతకుముందే వై.యస్. విజయమ్మపై మతపరమైన దాడికి దిగిన తెలుగుదేశం, బీజేపీలకు ఇప్పుడు అనిల్ దొరికాడు. షర్మిల బ్రదర్‌ని టార్గెట్‌చేసే పనిలో భాగంగా ఈ అల్లుడు 'బ్రదర్'పై బాణాన్ని గురిపెట్టారు ప్రతిపక్ష నేతలు. అనిల్‌ను అడ్డం పెట్టుకుని ప్రజలలో మతపరమైన సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి ప్రజలలో జగన్ పాపులారిటీని తగ్గించాలని చూస్తున్న ప్రత్యర్థుల ప్రయత్నం ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి.

# నెల్లూరు కబుర్లు

## బదిలీకి సై...



రాజకీయ ఒత్తిళ్లు అయితేనేమీ, తనను చుట్టు ముడుతున్న ఆరోపణల వల్లనైతేనేమీ ఇక్కడ నుండి బదిలీ కావడానికి జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్ సిద్ధంగా వున్నట్లు, ఈమేరకు ఆయన డిజిపి దినేష్‌రెడ్డిని కలిసి విన్నవించుకున్నట్లు సమాచారం. జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రమేయం లేకుండా రమణకుమార్ ఈ జిల్లాకు ఎస్పీగా రావడం జరిగింది. కొన్ని కారణాల వల్ల మంత్రి ఆనంకు ఆయనంటే పడకుండా వచ్చింది. గతంలో ఎమ్మెల్యే వివేకా సైతం బహిరంగంగానే జిల్లా పోలీసులపై విమర్శలు గుప్పించారు. రమణకుమార్‌ను బదిలీ చేయడానికి మంత్రిగా ఆనం గట్టిగానే ప్రయత్నించినా సీఎం, డిజిపిల వద్ద వున్న మంచిపేరుతో రమణకుమార్ బదిలీ రాకుండా చేసుకున్నారు. 'క్యాప్' ప్రాజెక్ట్‌కు వచ్చిన ప్రచారం ఆయన బదిలీని చాలాకాలం అడ్డుకుంది.

అయితే ఇటీవల కాలంలో జిల్లా పోలీసులపై విమర్శలు ఎక్కువయ్యాయి. ఈమధ్య కాలంలో జిల్లాలో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగింది. దొంగతనాలు, దారిదోపిడీలు, బైక్‌ల చోరీలు ఎక్కువయ్యాయి. నెల్లూరులో ట్రాఫిక్ సరిదిద్దలేనంత అధ్వాన్నంగా మారింది. ఇక సోమలరేగడ హత్యాకాండ, హరనాథపురంలో తల్లీ, కూతుర్ల దారుణహత్యల నేపథ్యంలో ఎస్పీని లక్ష్యంగా చేసుకుని పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. ఓ పక్క రాజకీయ ఒత్తిళ్లు, మరోపక్క పత్రికల్లో విమర్శల నేపథ్యంలో రమణకుమార్ తనంతట తానే బదిలీకి సిద్ధపడ్డాడని విశ్వసనీయవర్గాల కథనం.



ఈ నెల 3వ తేదీన నెల్లూరులోని రాజన్నభవన్‌లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్‌యాదవ్‌ల సమక్షంలో వైకాపాలో చేరిన ప్రగతినగర్ కార్యకర్తలు

### కమీషనర్‌ను కొనసాగించడం కోసం
## వివేకా విశ్వప్రయత్నం



నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ టీయస్ఆర్ ఆంజనేయులు మరో నెలలో పదవీవిరమణ చేయబోతున్నారు. దాదాపు 20ఏళ్ల కాలంలో నెల్లూరులో సుదీర్ఘకాలం పాటు నిలదొక్కుకున్న కమీషనర్ ఆంజనేయులే! రాజకీయ ఒత్తిళ్లు వున్నా ఎవరినీ నొప్పించకుండా మెప్పిస్తూ విధులలో సమర్ధవంతంగా రాణించాడు. నగరపాలక సంస్థలో ఎన్నో మార్పులు చేర్పులు తీసుకొచ్చి, పారిశుద్ధ్య సిబ్బందికి సైతం నెలనెలా జీతాలివ్వలేని స్థితిలో వున్న నెల్లూరు కార్పొరేషన్‌ను ఠంచన్‌గా జీతాలిచ్చే స్థాయికి తెచ్చాడు. నగరంలో పన్నుల వసూలు విధానాన్ని పకడ్బందీగా అమలు చేసాడు. అపరాధరుసుం మినహాయింపు ప్రచారాన్ని బాగానే ఊదరగొట్టి జనం నుండి ఆస్తిపన్నును బాగానే రాబట్టారు. కమీషనర్‌గా ఆంజనేయులు హయాంలోనే ఎన్నో అభివృద్ధి పనులకు రూపకల్పన జరిగింది. ప్రస్తుతం నగరంలో రోడ్లు, డ్రైనేజీ, పైపులైనులు వంటి పనులు భారీఎత్తున జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆంజనేయులు లేకపోతే ఆ పనులపై పర్యవేక్షణ లోపిస్తుందనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఆయన పదవీకాలాన్ని మరో ఆరునెలలు పొడిగించేందుకు విశ్వప్రయత్నం చేసాడని తెలుస్తుంది. ఇందుకోసం ప్రత్యేకంగా జి.ఓ కూడా తయారు చేయించారని సమాచారం. అయితే నెల్లూరులో జరుగుతున్న పనులను దృష్టిలో పెట్టుకుని ఆంజనేయులు కోసమే జిఓ జారీచేస్తే, దీనినడ్డం పెట్టుకుని చాలామంది అధికారులు తమ పదవీకాలాన్ని పొడిగించుకోవడానికి పైరవీలు చేసే అవకాశముండడంతో సీఎం జిఓను నిలిపేసినట్లు సమాచారం.

## స్టేడియం "వాకర్స్" రక్తదానం



నెల్లూరు దర్గామిట్టలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 118 మంది వాకర్స్ రక్తదానం చేసారు. దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్యశాల (పెద్దాసుపత్రి) వైద్యసిబ్బంది, జిల్లా ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ డా॥సుబ్బారావు, బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా॥శేషారత్నం, బ్లడ్‌క్యాంప్ మోటివేటర్ బి.లక్ష్మీనారాయణ, డి.యం.హెచ్.ఓ కార్యాలయ సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రాఘవేంద్రశెట్టి మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని అలాగే హెల్త్ ఆడిట్, క్రీడాపోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యదర్శి ఎన్.బలరామయ్యనాయుడు మాట్లాడుతూ బ్లడ్‌బ్యాంక్‌లలో రక్తనిధులు కళకళలాడుతుంటేనే ఏ సమయంలోనైనా ఎవ్వరినయినా ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి స్వర్ణరమేష్, డి.రమణయ్య, డా॥అంకిరెడ్డి, వై.నారాయణరావు, డా॥సత్యనారాయణ, జి.ఓబులురెడ్డి, వి.హజరత్‌బాబు మొదలగువారు పాల్గొన్నారు. రక్తదాతలందరికీ మాజీ కార్పొరేటర్ కిలారి తిరుపతినాయుడు అల్పాహారం అందించారు.

### ఆనం వివేకాకు
## అడ్‌హాక్ కమిటీ పరామర్శ

నెల్లూరురూరల్ శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డిని ఆదివారం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ సభ్యులు హైదరాబాదులో కలిశారు. అనారోగ్యంతో ఉన్న ఆనం వివేకాను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అడ్‌హాక్ కమిటీ ఛైర్మన్ షఫీమాలిక్, కమిటీ సభ్యులు మధుసూదన్‌రావు, కాయల సతీష్‌కుమార్, కె.చెన్నయ్య, బి.రామకృష్ణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మూలస్థానేశ్వరుని ఆదాయం

నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వస్వామి వారికి హుండీల ద్వారా రూ6,41,429 ఆధాయం లభించింది. గత ఏడాది నవంబర్ 8 తేది నుంచి శనివారం వరకు భక్తులు హుండీల్లో వేసిన నగదును లెక్కించగా ఈ ఆదాయం లభించింది. గత ఏడాది కంటే ఈ ఏడాది లక్ష ఆదాయం పెరిగినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయాల ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్ పర్యవేక్షణలో జరిగింది. నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి, ప్రధానార్చకులు సుబ్రహ్మణ్యం గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో పునర్జన్మ



లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ కె.లక్ష్మీనారాయణ భార్య కేదారి వెంకాయమ్మ (87) ఫిబ్రవరి 25న స్వర్గస్తురాలయ్యారు. ఆమె గతంలో నేత్రదానం చేయడానికి అంగీకారపత్రం సమర్పించి వుండడంతో లక్ష్మీనారాయణ, మోడరన్ ఐ ఆసుపత్రి సిబ్బంది ద్వారా ఆమె నేత్రాలను దానంచేసారు. ఈ సందర్భంగా నేత్రదాన ప్రచారకులు వై.వి.సుబ్బారావు వారికి సహకారం అందించారు. ఇదెంతో సంతోషకరమైన విషయం.

ఒక మనిషి చనిపోయిన తర్వాత మరో ఇద్దరికి చూపునివ్వడం అంటే చనిపోయిన మనిషి తిరిగి జన్మించినట్టే కదా!

### స్టోన్‌హౌస్‌పేటలో...
## ట్రాఫిక్‌పై అవగాహన

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ట్రాఫిక్ సమస్యపై నగర డిఎస్పీ వెంకటనాథరెడ్డి ఆధ్వర్యంలో రెండో నగర, ట్రాఫిక్ పోలీసులు ఈనెల 3న పాండురంగ అన్నదాన సమాజంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు విస్తరణ చేసినా స్టోన్‌హౌస్‌పేట ప్రధాన రహదారిపై అస్తవ్యస్తంగా నిలిపే వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడడం తెలిసిందే. హోల్‌సేల్, రిటైల్ దుకాణాలుండే ఈ ప్రదేశంలో రిక్షాలు నిలిపే వుంచి సరుకులు నింపడం, దించడం చేస్తుండడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంటుంది. వీటి గురించి నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి వ్యాపారస్తులకు కొన్ని సూచనలు చేసారు. దుకాణాల ముందు ఒక వరుసకు మాత్రమే వాహనాల పార్కింగ్ అనుమతి వుందని, అలాకాకుండా వాహనాలను ఇష్టప్రకారం నిలిపారంటే ఆ దుకాణాల వ్యాపారస్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన రాకపోకలు తక్కువగా వుండే మధ్యాహ్నం సమయాల్లో మాత్రమే సరుకులు నింపడం, దించడం చేయాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రెండో నగర సి.ఐ కోటారెడ్డి, ట్రాఫిక్ సి.ఐ సురేష్‌కుమార్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచికంటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అద్దేపల్లి సుబ్బారావు, షరాబు వెంకటేశ్వర్లు, రిక్షా కూలీలు పాల్గొన్నారు.

### మధుమేహ బాలలకు
## ఉచితంగా ఇన్సులిన్



చిన్నారికి ఇన్సులిన్ అందజేస్తున్న డా॥ అశోక్

క్రమం తప్పకుండా ప్రతినెల మొదటి ఆదివారం నెల్లూరు గాంధీబొమ్మ దగ్గర సాయిబాబా గుడి ప్రక్కనుండే నవీన్ దయాబెటిస్ క్లినిక్‌లో మధుమేహ బాలబాలికలకు ఉచితంగా పంపిణీచేసే ఇన్సులిన్ ఈ నెల 3న డా॥ ఈదూరు సుధాకర్ 22మందికి అందించారు. ఈసారి ఇన్సులిన్ దాత అయిన ఐయంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా॥ జి.అశోక్ మాట్లాడుతూ వ్యాయామం లేని జీవన సరళి, వంశపారంపర్యత తదితర కారణాలవల్ల బాలల్లో మధుమేహం వస్తుందని, దీనికి ఎటువంటి మాత్రలు లేవని, ఇన్సులిన్‌తోనే మధుమేహాన్ని అదుపులో వుంచుకోవాలని పేర్కొన్నారు. మధుమేహంతో బాధపడే పేదబాలబాలికలకు, గర్భిణీస్త్రీలకు ఇన్సులిన్‌ను గత ఏడాది నుంచి ఉచితంగా అందిస్తున్న డా॥ ఈదూరు సుధాకర్ అభినందనీయుడని అన్నారు. కార్యక్రమంలో మధుమేహ పీడిత బాలలు, తల్లిదండ్రులు, సాహితీమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తుల గుండెల్లో సింహస్వప్నం
### --- పోలీసులకు 'లక్కీ' నేను ---



నేరస్తుల గుండెల్లో సింహస్వప్నాన్ని... ఇక నుంచి నేరస్తుల పనిపట్టడం నావంతు. విధి నిర్వహణలో ఎలాంటి భేషజాలకు తావు లేకుండా నిజాయితీగా వ్యవహరిస్తాను. ఇంతకీ నేనెవరో తెలుసా నాపేరు లక్కీ(జాగిలం) (12నెలలు). నా నివాసం జిల్లా ఎస్పీ కార్యాలయం. శనివారం డ్యూటీలో చేరాను. ఇక నుంచి నమ్మకంగా, బాధ్యతగా సేవలందిస్తాను. నా సహచరులైన డానీ, సింధు, పింకీ, డైమండ్‌లు పోలీసుశాఖలో ఉన్నారు. లక్కీ పేరుతో ఉన్న నేను నా బాస్ (ఎస్పీ)కి నావంతు సేవలందిస్తాను. పోలీసులకు 'లక్కీ'గా చిక్కాను.

PDF Compressor Free Version





ఈ నెల 4వ తేదీన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై నెల్లూరు కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సెట్‌కాన్ఫరెన్స్‌లో తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, పక్కన జేసీ బి.లక్ష్మీకాంతం, జిల్లా రెవెన్యూ అధికారి బి.రామిరెడ్డి, ఇతర అధికారులు.

### శ్రీసిటీలో అత్యాధునిక నేత్ర వైద్యశాల

# శంకర నేత్రాలయతో అవగహనా ఒప్పందం

సింహపురి సమాచారం

తడలోని శ్రీసిటీ ప్రాంత ప్రజల అవసరాలకోసం అత్యాధునిక సౌకర్యాలుకల నేత్ర వైద్యశాలను స్థాపించదానికి శ్రీసిటీ యాజమాన్యం నాంది పలికింది. ఈ నెల 2వ తేదీ చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రముఖ నేత్రవైద్యసంస్థ శంకర నేత్రాలయతో శ్రీసిటీ యాజమాన్యం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శంకర నేత్రాలయచైర్మెన్ డాక్టర్ ఎస్.ఎస్.బద్రీనాథ్‌లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.




ఈ ఒప్పందం ప్రకారం మరో మూడేళ్లలో శ్రీసిటీలో 10ఎకరాల విశాలస్థలంలో నేత్ర సంబంధ వైద్య సేవలు, శస్త్రచికిత్సలు చేసే సూపర్‌స్పెషాలిటీ నేత్ర వైద్య సౌకర్యాలు అందించే శ్రీసిటీ–శంకర నేత్ర వైద్యశాల ఏర్పాటు కానుంది. మరో మూడు నెలల్లో ప్రస్తుతం శ్రీసిటీలో ఉన్న 20పడకల వైద్యశాలలోనే నేత్ర వైద్యసేవలు ప్రారంభమవుతాయి.

ఈ సందర్భంగా శంకర నేత్రాలయ ఛైర్మెన్ డాక్టర్ ఎస్.ఎస్.బద్రీనాథ్ మాట్లాడుతూ పేద ప్రజల నేత్రపరమైన వైద్య అవసరాలు, శస్త్రచికిత్సలు అందించడం కోసం నేత్రాలయ ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీసిటీని అభినందించారు. ప్రస్తుతం చెన్నైకి చిత్తూరు, నెల్లూరుజిల్లాల నుంచి ప్రతి ఏడాది 2,500మంది కాటరాక్ట్ శస్త్రచికిత్సల కోసం, 600మంది కీలక శస్త్రచికిత్సల కోసం వస్తున్నారని, వీరి అవసరాలను కూడా శ్రీసిటీ–శంకరనేత్రాలయ ద్వారా తీర్చే అవకాశం లభించిందన్నారు.

శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంతాల ప్రజలు అత్యాధునిక నేత్ర సంబంధ వైద్య చికిత్సల కోసం సుదూర ప్రాంతంలోని చెన్నై, కోయంబత్తూరు, పుదుచ్చేరి వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయడానికే శ్రీసిటీలో అత్యాధునిక నేత్ర వైద్యశాల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఇందుకు సహకరించిన డాక్టర్ బద్రీనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయకు చెందిన డాక్టర్ ఎస్.భాస్కరన్, బోర్డు సభ్యుడు ఆర్.రాజగోపాల్ తదితర ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# సిబిఐ పద్మవ్యూహాన్ని జగన్ ఛేదిస్తాడు

**కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

ప్రజానేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి సిబిఐ పద్మవ్యూహాన్ని పటాపంచలు చేసి .రాష్ట్ర ప్రజల స్వాగతంతో త్వరలో బయటకు వస్తాడని వైయస్సార్‌సీపీ నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంగం మండలం పడమటిపాలెంలోని సాయిబాబా మందిరం 13వ వార్షికోత్సవంలో కోటంరెడ్డి పాల్గొన్నారు. జగన్ సిఎం కావాలని కోరుకుంటూ జగన్మోహన్ రెడ్డి, భారతి పేర్లమీద పూజలు నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్, టిడిపిలు జగన్‌ను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. జైలులో ఉన్న జగన్‌పై ప్రజల్లో ఉన్న అభిమానం తగ్గకపోవడంతో ఎల్లో మీడియాను అడ్డంపెట్టుకుని అసత్యాలు, అభూతకల్పనల వ్రాతలతో ప్రజల ముందు ఉంచుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో జగన్ సిఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డా॥పి.అనిల్‌కుమార్‌యాదవ్, రూప్‌కుమార్‌యాదవ్,



పూజలు నిర్వహిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు

మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రావుల ప్రసాద్‌గౌడ్, సంగం మండలనేతలు శ్రీనివాసులురెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్‌చేసిన రత్నం మ్యూజిక్ షో

హైస్కూల్ మ్యూజిక్, మాడరన్ మాంగోలియన్ మ్యూజిక్, బూమ్‌బూమ్ పాప్‌స్టార్స్, క్రేజీగర్ల్స్, లిటిల్‌రాకర్స్, ఒలింపియాడ్ స్మార్ట్, షైనింగ్‌స్టార్స్, క్రియేటివ్ గర్ల్స్, సోనియాసోనియా, లైలా ఓలైలా, శివతాండవం తదితర పాటలకు విభిన్న రీతిలో నృత్యా భినయం చేసి ఈనెల 1న నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో డా॥కిషోర్స్ రత్నం జెన్‌నెక్స్ట్ స్కూల్స్ విద్యార్థులు హోరెత్తించారు. ఉదయం 9గంటల నుండి రాత్రి 9.30గంటల వరకు సరస్వతి నగర్, మాగుంటలేఅవుట్, గాయత్రి నగర్, వేదాయ పాళెం, డైకస్‌రోడ్డులో వున్న రత్నం హైస్కూల్స్ విద్యార్థులు "హైస్కూల్ మ్యూజికల్–3షో" పేరిట జరిగిన కార్య క్రమంలో ఎడతెరపిలేకుండా కురిసిన జోరువానలాగా 110 నృత్యాలతో






అలరించారు. కార్యక్రమంలో రత్నం విద్యాసంస్థల డైరెక్టర్ డా॥కృష్ణకిషోర్ మాట్లాడుతూ నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ అలసి పోయిన విద్యార్థుల మనసులకు కాసింత ఉల్లాసం కలిగేలా ఈ "షో" చేస్తుందని, దీని వలన వారిలో చురుకుదనం పెరుగుతుందని తెలిపారు. నృత్యాలకు వారు చేసిన సాధన, చదువులో కూడా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయడంలో తాము ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, నృత్యంలో చక్కటి మెళకువలు నేర్పి, సాధన చేయించిన నృత్య కళాకారులను, అందుకు సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలలో కూడా రాణిస్తే తమ ఉజ్వల భవిష్యత్తుకు ఉత్సాహంగా పునాది వేసుకోగలరని పేర్కొన్నారు. వివిధ పోటీపరీక్షలలో విజయాలు సాధించేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నూతన విద్యా విధానంలో విద్యనందిస్తూ, సాంస్కృతిక అంశాలలో సైతం విద్యార్థులు రాణించేలా చేస్తున్న రత్నం విద్యాసంస్థల డైరెక్టర్లు డా॥కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు అభినందనీయులని అన్నారు.

కార్యక్రమంలో రత్నం స్కూల్స్ జనరల్ మేనేజర్ రామ్మూర్తి నాయుడు, సీనియర్ మేనేజర్ రాజేష్, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అదోగతి

**టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర**



కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అదోగతిపాలయిందని టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర విమర్శించారు. 3వ తేదీ నెల్లూరు పార్టీ ఆఫీసులో జరిగిన విలేకర్ల సమావేశంలో రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కాంగ్రెస్, వైయస్సార్‌సిపిలు శ్వేతపత్రం విడుదల చేయా లని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర బడ్జెట్ 1.47లక్షల కోట్లు ఉంటే, అప్పులు రూ.1.70 లక్షల కోట్లు ఉన్నాయన్నారు. టిడిపి హయాంలో పన్నుల రూపంలో రూ.16.25వేల కోట్లు వచ్చిందన్నారు. ఆనాడు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చంద్రబాబు అప్పులు తెస్తే కాంగ్రెస్ నాయకులు ప్రపంచ బ్యాంకు జీతగాడని విమర్శించారని, టిడిపి 9ఏళ్ల పాలనలో రూ.24వేల కోట్లు అప్పులు మాత్రమే చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ అభివృద్ధి కోసం ఖర్చుచేసిందో చెప్పాలన్నారు. 2014లో రాష్ట్ర ప్రజలు ఎవరికి పట్టం కడతారో ఎన్నికల్లో తేలుతుంద న్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కిలారి వెంకటస్వామినాయుడు, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, రావుల దశరధరామయ్యగౌడ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు అంచెల వాణి తదితరులు పాల్గొన్నారు.

# చీట్లాటబ్యాచ్ అరెస్ట్


పెద్దలు సంపాదించింది తిని కూర్చోకుండా, ఏ పనిపాటాలేని సోమరిపోతులు పొద్దుపోక తాపీగా చీట్లాట ఆడుతుంటే(ఊరికే కాదు, లక్షల్లో డబ్బుపెట్టి) ఆదివారం అనుకోకుండా పోలీసోళ్లు దాడిచేసి 15మందిని పట్టుకున్నారు. వారి వద్దవున్న రూ.2.13 లక్షలు డబ్బు, 16సెల్‌ఫోన్లు, 4మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆటాడించే అసలు పెద్దమనిషి పోలీసోళ్ల కళ్లు గప్పి ఉడాయించాడు. ఈ సంగతి ఎక్కడో కాదు, నెల్లూరులోని తడికలబజార్ సెంటర్‌లో జరిగింది. పోలీసోళ్లు చెప్పిన సంగతిమేరకు తడికలబజార్ సెంటర్లోని పల్లాల సోమనాథ్ అనే పెద్దాయన తనకు చెందిన స్థలంలో గుడిసేసి వారంరోజులుగా చీట్లాట ఆడిస్తున్నాడు. ఈ సంగతిని ఎవరో లీక్ చేసారంట... అదరాబదరా 2వ నగర సిఐ కోటారెడ్డి, ఐడిపార్టీ సిబ్బందితో కాపు కాచి దాడిచేశారు. ఈ దాడిలో 15మంది ప్రబుద్ధులను అరెస్ట్ చేసి, తప్పించుకున్న పల్లాల సోమనాథ్ కోసం గాలించి పక్కరోజు పట్టేసారు. ఈ దాడిలో 2వ నగర ఎస్సై డి.రమణయ్య, ఐడి పార్టీ సిబ్బంది గంగాధర్, శీను, స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ బ్రహ్మానందం, కానిస్టేబుళ్లు నజ్మల్, యువకుమార్, విజయకుమార్‌లు ఉన్నారు.

కొసమెరుపు–చీట్లాటలో పట్టుబడ్డ 15మంది ప్రబుద్ధులను(పేర్లు వద్దులేండి) విడిచిపెట్టాలంటూ ఓ ఎమ్మెల్యే నుంచి పోలీసోళ్లకు వత్తిడి వచ్చింది. ఈ సీన్ ఎట్లా మారుతుందో చూద్దాం!


# కదంబం

## దాచేపల్లి నానీలు

కోసూరి రవికుమార్,
దాచేపల్లి, 94913 36488.



* సూరీడంతే
అమ్మకూచి
వానాకాలమంతా
మబ్బుచాటు బూచి



* సీతాకోకది
గొప్ప బంధుప్రేమ
పువ్వు పువ్వునూ
ప్రేమగా పలకరిస్తుంది

* పట్టాలవెంట
ఆమె పరుగు
పల్లె
రైలులో చితికిన పల్లీ





* నేర్పుగా తరిగారెవరో
చంద్రుడ్ని
కొబ్బరాకే
అందమైన కత్తి

* రైతుల ప్రాణాలతోనే
ఆడుకుంటోంది
వానమబ్బు
భలే జూదరి





* ఎరువుకెంత బలం
చల్లకుండానే
రోడ్డుమీద
రైతుల్ని పండిస్తుంది

## మలేసియాలో ప్రపంచ తెలుగు మహాసభలు

శ్రీ విజయనామ ఉగాదిని పురస్కరించుకొని, ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు వి.యల్.ఇందిరాదత్, మలేసియా తెలుగు సంఘం అధ్యక్షుడు డా॥అచ్చయ్యకుమార్ రావు ఆధ్వర్యంలో, ప్రపంచ తెలుగు సమాఖ్య 10వద్వైవార్షిక మహాసభను మలేసియా కౌలాలంపూర్‌లోని "సన్‌వే రిసార్ట్ హోటల్‌లో ఏప్రిల్ 12, 13, 14 తేదీలలో జరుగుతాయని, ఈ సభలను మలేసియా ప్రధాన మంత్రి, తమిళనాడు గవర్నర్ కె.రోశయ్యలు ప్రారంభిస్తారని ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు రీజనల్ ఛైర్మెన్ ఎన్.బలరామయ్య నాయుడు వైస్‌ఛైర్మెన్ వి.హజరత్‌బాబు, సభ్యులు బివి నరసింహంలు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సభలకు వచ్చేందుకు ఇప్పటికే భారతదేశం, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, మారిషస్, మియన్మార్, సింగపూర్, మలేసియా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐరోపా, మధ్యతూర్పు ఆసియా దేశాల నుండి ప్రతినిధులుగా నమోదు చేసుకొని వున్నారన్నారు.

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి వున్న తెలుగువారి మధ్య సంఘీభావాన్ని పెంపొందించడానికి, మన సాహిత్యాలు, కళలు క్షీణించిపోకుండా పదిలపరచి భావితరాల వారికి అందించాలన్న సదాశయంతో ఈ సమాఖ్య కృషి చేస్తుందన్నారు. ఇప్పటి వరకు చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీ, విశాఖపట్నం, సింగపూర్, బెంగుళూరు, దుబాయి, విజయవాడల్లో ఈ సభలు నిర్వహించారని తెలిపారు. ఈ సభల్లో తెలుగుభాష, సంస్కృతులకు సంబంధించిన అనేక అంశాలపై చర్చలు, కవితా గోష్ఠులు, మన కళారూపాల ప్రదర్శన, సంగీత కార్యక్రమాలు తదితర అంశాలపై సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు 9441003505, 9849177522, 9985553263 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

గుంటూరుజిల్లా రచయితల సంఘం

## సాహిత్య పురస్కారాలకు కథ, కవితలకు ఆహ్వానం

గుంటూరుజిల్లా రచయితల సంఘం ప్రతి ఏటా ఇస్తున్నట్లే ఈ సంవత్సరం కూడా సాహిత్య పురస్కారాలను అందివ్వడానికి కథాసంపుటి, కవితా సంపుటులను ఆహ్వానిస్తుంది. 2012 సంవత్సరంలో ప్రచురించబడిన సంపుటులు 4ప్రతులను మార్చి 31లోపు కోసూరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి, జిల్లా రచయితల సంఘం, గ్రంథాలయం వద్ద, దాచేపల్లి, గుంటూరుజిల్లా -522414. చిరునామాకు పంపాలి.

# కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే అదృష్టం

శ్రీను గల్పిక

- భేతాళకథ

పట్టువదలని హైటెక్ విక్రమార్కుడు ఎర్లీ మార్నింగ్ ఎయిట్ థర్టీకల్లా నిద్రలేచి కడుపులో ఎలుకలు, పిల్లులు జాయింట్‌గా పరుగెడుతున్నట్లుండడంతో మురళీకృష్ణ హోటల్‌కెళ్లి నాలుగు ఇడ్లీలలో నాలుగు లీటర్ల సాంబార్ పోసుకుని టిఫిన్ కానిచ్చాడు. తర్వాత తన గదికి వెళ్లి స్నానం చేసి తర్వాత పల్లుతోమలేదనే సంగతి గుర్తుకొచ్చి అది కూడా కానిచ్చేసాడు. తీరా డ్రెస్‌వేసుకుని బయటకొచ్చే సమయంలో తాగిన సాంబార్ కడుపులో కరాళనృత్యం వేయడం మొదలుపెట్టడంతో మరోసారి బాత్రూంకు వెళ్లి వరల్డ్‌వార్‌లో శత్రుదేశం మీద గెలిచిన వీరుడిలా హ్యాపీగా బయటకొచ్చాడు. తర్వాత మద్రాసు బస్టాండ్ సెంటర్‌లో షేర్ ఆటో ఎక్కి పెద్దాసుపత్రి వద్ద దిగాడు. ఆసుపత్రిలోని మార్చురీ వద్దకెళ్లి రోడ్డు ప్రయాణంలో మరణించిన ఓ బాడీని భుజాన వేసుకుని బోడిగాడితోటలోని రోటరీక్లబ్ శ్మశానవాటికవైపు నడవసాగాడు. విక్రమార్కుడు టీటీడీ కల్యాణ మండపం వద్దకు వెళ్లేసరికి ఎండ చురుక్కుమంటుండడంతో బాడీలోని భేతాళుడికి మెలకువ వచ్చి... రాజా! ఏ ఆటో ఏపక్కనుంచి వచ్చి గుద్దుతుందో, ఏ టౌన్‌బస్సు ఏ సందులో నుండి వచ్చి తొక్కుతుందో తెలియని నెల్లూరురోడ్లపై రైల్వే హమాలీలా నువ్వు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే నా గుండె నీరవుతుంది. నీకు శ్రమ తెలియకుండా వుండేందుకు 'ముగ్గురులో అదృష్టవంతులెవరు' అనే స్టోరీని చెబుతాను విను... అంటూ మొదలుపెట్టాడు.

అనుకోకుండా, కలలోనైనా వూహించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాడు కిరణ్‌కుమార్‌రెడ్డి. ముఖ్యమంత్రిగా వై.యస్. ప్రజలకు ఇవ్వడమే పనిగా పెట్టుకుని వుంటే, కిరణ్ మాత్రం ప్రజల ముక్కుపిండి దండుకోవడమే పనిగా పెట్టుకున్నాడు. రాష్ట్రంలో ప్రజల మీద ఆయన విధించని సర్‌ఛార్జీలు లేవు. కట్టించుకోని పన్నులు లేవు. మనిషి నిద్రలేవాలంటే సర్‌ఛార్జ్, నిద్రపోవాలంటే సర్‌ఛార్జ్, తిండి తినాలన్నా సర్‌ఛార్జ్, బాత్రూంకు పోయినా సర్‌ఛార్జ్, పోకున్నా సర్‌ఛార్జ్... ఇలా సవాలక్ష సర్‌ఛార్జ్‌లు ప్రవేశపెట్టి ప్రజల దుంప తెంచి ఆయన మాత్రం హాయిగా వున్నాడు. కిరణ్ సర్‌ఛార్జీల పేరుతో ప్రజలను బాదుతున్న విధానం చూసి కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనను మార్చకుండా ముఖ్యమంత్రిగా కొనసాగిస్తూనే వుంది. ప్రజల సమస్యలను మాత్రం అలాగే వుంచడమే కాదు, వాటిని పదింతలు చేసిన కిరణ్‌కుమార్‌రెడ్డి తన సమస్యలను మాత్రం అన్నింటిని పరిష్కరించుకుంటున్నాడు. సీఎం పదవి అనుకోకుండా వచ్చింది. ఆయన ఏ ప్రయత్నం చేయకుండానే పార్టీలో సమస్యలు సమసిపోతున్నాయి. సీఎం కుర్చీ పదిలంగా వుంది.

ఇక 'నన్ను నమ్మండి' అంటూ ముందొకటీ వెనుకొకటీ స్లోగన్ బోర్డులు వేలాడదీసుకుని నడుస్తున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడిది వింత పరిస్థితి. అధికారంలో వున్నప్పుడు ఆయన ప్రజలను లెక్కచేయలేదు. కాబట్టి ప్రజలు ఇప్పుడు ఆయన్ను లెక్కచేయడం లేదు. 63ఏళ్ల వయసులో కూడా నానా అగచాట్లు పడి పాదయాత్ర చేస్తున్నాడు. పవర్ కోసం ఆయన పాదయాత్ర చేస్తుంటే పవర్ మాట ఏమోగాని ముందుగా షుగర్ వచ్చిందని వాపోతున్నాడు. మారిన మీ చంద్రబాబును చూడండంటూ ఆయన గ్రామాల్లోకి వస్తుంటే మారిన చంద్రబాబు ఇంకెంత భయంకరంగా వుంటాడోనని జనం ఆందోళన చెందుతున్నారు. ఇంకోసారి అవకాశమివ్వండి... నా తడాఖా ఏంటో చూపిస్తానని ఆయన అంటుంటే, ఒక్కసారి అవకాశ మిచ్చినందుకే ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చింది, ఇంకోసారి ఇచ్చామంటే అమ్ముకోవడానికి ఒంటిమీద గోచీ గుడ్డ తప్ప ఇంకేమీలేదని రైతన్నలు వాపోతున్నారు. అధికారంలో లేకపోతే నాయకులు మానసికంగా ఎంతగా నలిగిపోతారో, అధికారం కోసం ఎంతగా తపనపడతారోననే దానికి చంద్రబాబు పాదయాత్ర పెద్ద ఉదాహరణ. ఈ వయసులో నెత్తిమీద తడిగుడ్డ వేసుకుని ఏ.సి.రూమ్‌లో హాయిగా పడుకోవాల్సినవాడు ఎండల్లో నానా తంటాలు పడుతున్నాడు.

ఇక జైలులో వున్న జగన్‌ను చూద్దాం. మా ఇంటిదైవం, మా కులదైవం నీవేనమ్మా అని సోనియాగాంధీని పొగిడివుంటే జగన్ జైలుకు బదులుగా ప్రతిరోజూ టెన్‌జనపథ్‌లో వుండేవాడు. బోనస్‌గా కేంద్రమంత్రి పదవి కూడా వచ్చివుండేది. నీ మాటే మాకు వేదవాక్కు అని ఒక్క మాట సోనియాతో అనివుంటే జగన్ తలరాత ఇంకో రకంగా టైప్ చేయబడివుండేది. కాని నువ్వెంత... నీ అధికారమెంత అంటూ సోనియాగాంధీని ప్రశ్నించిన పాపానికి ఈరోజు జైలులో ఊచలు లెక్కపెడుతున్నాడు. ఆరు నెలలయినా బయటకు రాలేకపోతున్నాడు... అని భేతాళుడు ముగ్గురి స్టోరీలు చెప్పి... విక్రమార్క... ఇప్పుడు చెప్పు... ఈ ముగ్గురిలో రియల్ అదృష్టవంతుడెవరు? ఎండల్లో అగచాట్లు పడుతున్న చంద్రబాబా? జైలులో కష్టాలు పడుతున్న జగనా? లేక హాయిగా సీఎం కుర్చీలో వున్న కిరణా? ఈ ప్రశ్నకు కరెక్ట్‌గా సమాధానం చెప్పలేకపోయావో కిరణ్‌కుమార్‌రెడ్డి పాలన సాగుతున్న ఆంధ్రప్రదేశ్‌లో ఒక పరిశ్రమ యజమానివై, కరెంట్ కోతలతో పరిశ్రమ నడవ లేక అప్పులపాలై ఫ్యాక్టరీని మూతేసుకుని ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేస్తావని హెచ్చరించాడు. దానికి విక్రమార్కుడు... భేతాళా! ఈ ముగ్గురులో అదృష్టవంతుడు జగన్ అని చెప్పాడు. ఆ మాటకు భేతాళుడు అవాక్కై... అదేంటి రాజా! కౌన్‌బనేగా కరోడ్‌పతి ప్రోగ్రాంలో చెప్పినంత ఈజీగా చెప్పేసావు. ఈ సమాధానం గురించి ఇంకోసారి ఆలోచించు అని అడిగాడు. ముమ్మాటికీ జగనే అదృష్టవంతుడు అని విక్రమార్కుడు మళ్లీ చెప్పాడు. అదెలా? అని భేతాళుడు ప్రశ్నించాడు. అందుకు విక్రమార్కుడు... భేతాళ... కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే అధికారం అనే సామెత జగన్ విషయంలో నిజం కాబోతుంది. గతంలో చంద్రబాబునాయుడు 9ఏళ్లు సీఎంగా వుంటే మొదటి 8ఏళ్లు కరెంట్ ఛార్జీల జోలికి పోలేదు. కరెక్ట్‌గా ఎన్నికలొచ్చే సంవత్సరం ముందు భారీగా కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజల ఆగ్రహానికి గురయ్యాడు. 2004లో వై.యస్. సారధ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి చంద్రబాబు మార్గం సుగమం చేసాడు. అట్లాగే ఇప్పుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు బాటలోనే వున్నాడు. ఎన్నికలు ఇంకో ఏడాది కాలంలోనే వుండగా భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచడం, సర్‌ఛార్జీలు బాదడం చేసారు. ఇదంతా కూడా ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను, జగన్ పట్ల సానుకూలతను పెంచుతుంది. చంద్రబాబు కాళ్లరిగేలా తిరుగుతున్నా జనాలు చలించడం లేదు. కాని జగన్ జైలులో వున్నా జనం ఆయన కోసం ఎదురుచూస్తున్నారు. అదీగాక జగన్ బయట వుండుంటే ఓదార్పు యాత్ర చేస్తూనే వుండేవాడు. జనానికి కొంత పాత అయిపోయేవాడు. ఇమేజ్ కూడా తగ్గేది. కాని జగన్‌ను జైలులోవుంచి, ఆయన బయట కొచ్చాక ఎన్నికలలోనే పాదయాత్ర చేసుకునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. ప్రత్యర్థులు పన్నిన కుట్రలను కూడా తనకు అనుకూలంగా మలచుకున్నాడు. కాబట్టి అన్ని విధాలా జగన్ అదృష్టవంతుడు అని చెప్పాడు. ఆ సమాధానానికి సంతృప్తి చెందిన భేతాళుడు విక్రమార్కుడు భుజం మీదే బాడీని వదిలేసి పరారయ్యాడు.

## సరస్వతీ నిధికి 20వేలు విరాళం



నెల్లూరు జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ ఏర్పాటుచేసిన సరస్వతీనిధికి ఆలిండియా సెంట్రల్ పారామిలిటరి ఫోర్స్ సర్వీస్ అసోసియేషన్ జిల్లాశాఖ సభ్యులు 20వేల రూపాయల చెక్కును సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీధర్‌ను కలసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. జిల్లాశాఖసభ్యులు చిన్నయ్య, హఫీజ్‌బాషా, ముత్తయ్య, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

## నెల్లూరు ఉపాధ్యాయులకు హైదరాబాద్‌లో సన్మానం

ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు గణిత పాఠ్యపుస్తక రచనలో నెల్లూరుకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను సోమవారం హైదరాబాద్ పబ్లిక్‌గార్డెన్స్ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. గణిత పాఠ్యపుస్తక రచనకు చేసిన సేవలను రాష్ట్ర విద్యాశాఖామంత్రి శైలజానాథ్ కొనియాడారు. ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ రచనలో డా॥పి.రమేష్, కె.ఆంథోనిరెడ్డి, టివి రాంకుమార్, సోమప్రసాద బాబు, ఎస్.నరశింహమూర్తిలు ఉన్నారు.

## 9న శ్రీకృష్ణలీలా తరంగాల భక్తిగానలహరి

శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సభ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 9వతేదీ శనివారం సాయంత్రం నెల్లూరు టౌనుహాలునందు భక్తిగానలహరి జరుగుతుందని శ్రీ గురుకృప సంగీత విద్యాలయం అధినేత శ్రీమతి ఎ.లక్ష్మీప్రసన్న తెలిపారు. నాటి సభకు కావలి శాసనసభ్యులు బీదామస్తాన్‌రావు, స్వర్ణభారత్‌ట్రస్ట్ శ్రీమతి దీపావెంకట్, మురళీకృష్ణ 70యండి వీరిశెట్టి హజరత్‌బాబు ఆనం రంగమయూర్‌రెడ్డి, బివి.నరసింహం, పత్తి రవిచంద్రబాబు, పేర్నాటి రంగారెడ్డి, సి.మునికుమార్, పంచాగ్నుల వెంకట విశ్వనాథం తదితరులు ఆత్మీయ అతిథులుగా హాజరవుతారు. సభానంతరం మల్లాది అనూషా, మల్లాది భావన, వి.ఎల్.శ్రీకళ, ఎం.అంజన, ఆర్.లక్ష్మీప్రసన్న, ఆర్.ఎల్.కీర్తన, ఆర్.రాగ, సవ్వితలచే భక్తిగానలహరి జరుగుతుందని, సంగీతప్రియులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె తెలిపారు.


## అడహాక్ కమిటీతో సమర్థవంతంగా రెడ్‌క్రాస్ సేవలు

నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 4న రెడ్‌క్రాస్ అడ్‌హాక్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ నిర్వహణలో గతంలో చోటు చేసుకున్న లోపాలు సరిదిద్దాలని, ప్రజలకు రెడ్‌క్రాస్ సేవల గురించి తెలియపరిచే అవగాహనా సదస్సులు జరపాలని పేర్కొన్నారు. 10మంది అధికారులతో అడహాక్ కమిటీ ఏర్పాటుచేసినట్లు, ప్రతివారం కమిటీ సమావేశమై సేవలపై సమీక్షిస్తుందని తెలిపారు. ప్రతినెలా 4వ శనివారం కమిటీ నివేదికను తనకు అందజేయాలని కమిటీని ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా రెడ్‌క్రాస్ సేవలను సమర్థవంతంగా అధికారులు అందించాలని సూచించారు.

PDF Compressor Free Version



## మేషం



అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో కొత్త ప్రణాళికతో ముందుకు సాగుతారు. ఆదాయం పెరుగుతుంది. చేస్తున్న కాంట్రాక్టులు, ఏజెన్సీలు ఇంకా కొంతకాలం పొడిగింపబడే అవకాశం ఉన్నది. ఇంటాబయట సమస్యలను గత అనుభవంతో అధిగమిస్తారు. పెట్టుబడులు, డిపాజిట్‌చేయడం వంటి పనులు జరుగుతాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

ఆర్థికముగా బాగుండి ఆదాయం పెరుగుతుంది. వృత్తి ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రాణిస్తారు. పబ్లిక్‌లో పలుకుబడి గౌరవం బాగుండి. అనుకున్న పనులు జరిగిపోతాయి. గృహ వస్తు వాహన రిపేర్లు జరుపుతారు. ఆర్థికపరంగా పెట్టుబడులకై ఆహ్వానాలు అందుతాయి. దూరప్రయాణాలుంటాయి. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. దైవకార్యాలలో పాల్గొంటారు.

## మిథునం



మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

లౌకికమైన నిర్ణయాలైనా, ఆర్థికపరమైన నిర్ణయాలైనా తొందరపడి చేయకండి. వృత్తి నిర్వహణలో సంతృప్తి. వ్యాపారరంగాలలో అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. బంధుమిత్రులు చేరువకాగలరు. కుటుంబంలో చిన్న విభేదాలుంటాయి కాబట్టి సర్దుబాటు చేసుకోనడం మంచిది. షేర్లు స్థిరాస్తుల మీద రాబడి ఉంటుంది. దైవకార్యాలలో పాల్గొంటారు. పరీక్షలు బాగానే వ్రాస్తారు.


## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

వ్యాపార విస్తరణకు అభివృద్ధికి కష్టపడతారు. కాని ఫలితం ఆశించినంతగా ఉండదు. ఇంట్లో, బంధువర్గంతో అనారోగ్య బాధితులుండుట చేత ఆందోళనగా ఉంటుంది. స్థిరాస్తుల లావాదేవీలు, ఆర్థిక ఒడంబడికలు వాయిదా పడతాయి. ఇతర పనులు అనుకున్నట్లుగానే జరుగుతుంటాయి. ఇంజనీరింగ్, శాస్త్రరంగాల వారికి కొత్త ప్రాజెక్టులు దొరకవచ్చును.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

కొత్త పథకాలతో వ్యాపారవిస్తరణ, నూతన పెట్టుబడులు పొందుతారు. స్థిరాస్తుల వ్యవహారాలలో తొందరపాటు నిర్ణయాలు తీసుకొనకుండా జాగ్రత్తపడాలి. ఆదాయం బాగుంటుంది కుటుంబసౌఖ్యం బాగుంటుంది. వృత్తి పరంగా, పారిశ్రామికరంగాల వారు అభివృద్ధి చెందుతారు. ఉద్యోగులకు అధికారవర్గానికి పనిభారం, ప్రభుత్వవత్తిడి ఎక్కువగా ఉంటుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

అనుకున్న పనులు హడావుడిగా పూర్తిచేయడం, అనవసర ఖర్చులు పైనబడటం జరుగుతుంది. వృత్తి పరంగా ప్రోత్సాహం బాగుంటుంది. వ్యాపారవర్గాల వారికి ఆశించిన స్థాయిలో రాబడి ఉండదు. అధికారుల తనిఖీలు, వేధింపులు ఉద్యోగులపై, వ్యాపారులపై ఉంటుంది. ఉద్యోగులు, అధికారులు ప్రలోభాలకు దూరంగా ఉండండి. అవసరాలకు ఋణాలు చేయవలసి రావచ్చును.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 08.03.2013 నుండి
తేది. 14.03.2013 వరకు

ఈవారం మేషంలో కేతువు, వృషభంలో గురువు, తులలో శనిరాహువులు, మకర కుంభమీనరాశులలో చంద్రుడు, కుంభంలో రవిబుధశుక్రులు, మీనంలో కుజుడు సంచరిస్తారు.

### పంచాంగము :

తేది 10 ఆదివారము మహాశివరాత్రి.
శుక్ర మౌఢ్యమి జరుగుచున్నది.

### మాఘమాస కృష్ణపక్షతిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 08 | శుక్ర | ఏకాదశి | ఉ॥ గం.7.30వ॥ |
| | పిదప | ద్వాదశి | రా॥ గం.5.21వ॥ |
| తేది. 09 | శని | త్రయోదశి | రా॥ గం.3.41వ॥ |
| తేది. 10 | ఆది | చతుర్దశి | రా॥ గం.2.17వ॥ |
| తేది. 11 | సోమ | పూర్ణిమ | రా॥ గం.1.24వ॥ |

### ఫాల్గుణమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 12 | మంగళ | పాడ్యమి | రా॥ గం. 12.54వ॥ |
| తేది. 13 | బుధ | విదియ | రా॥ గం.12.58వ॥ |
| తేది. 14 | గురు | తదియ | రా॥ గం.1.29వ॥ |


## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఋణాలు, హామీల విషయంలో మొగమాటాలకు పోకండి. వృత్తిపరంగా అభివృద్ధి పలుకుబడి బాగుంటుంది. వ్యాపారవృద్ధికి పెట్టుబడులకు ఋణాలు చేస్తారు. ఆర్థికస్థితికి ఇబ్బంది ఉండదు. కుటుంబవ్యవహారాల విషయంలో పట్టుదలకుపోయి రచ్చచేసుకొనవద్దు. ఆర్థికావకాశాలు బాగుంటాయి. అనుకున్న పనులు నిదానంగా జరగడం వల్ల టెన్షన్‌గా ఉంటుంది.


## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వృత్తి వ్యాపారాలలో మంచి అవకాశాలు దొరికి, ఆర్థికస్థితి వృద్ధిచెంది ఆదాయం పెరుగుతుంది. మీ మాటకు విలువ, గుర్తింపు పొందుతారు. ఉద్యోగులకు అధికారుల సహకారము, విధి నిర్వహణ సామర్థ్యం బాగుంటుంది. నిర్మాణాలకు, స్థిరాస్తులు కొనడానికి ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగులు వ్యాపారులు, సొంత వృత్తులవారు పబ్లిక్‌తో జాగ్రత్తగా మెలగండి.


## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఆర్థికాభివృద్ధికి ప్రయత్నాలు ఫలించగలవు. కొత్త కాంట్రాక్టులు వ్యాపారాభాగసామ్య అవకాశాలు లభించి ఆదాయం పెరుగుతుంది. వృత్తిపరంగా వృద్ధి చెందుతారు. శారీరక మానసిక శ్రమవల్ల ఆరోగ్యం లోపించవచ్చును. ఉద్యోగాలలో మార్పులుండవచ్చును. చేసే పనులందు ఆటంకాలను అధిగమిస్తారు. స్థిరాస్తుల లావాదేవీలపై దృష్టిపెడతారు. షేర్లపై లాభాలుంటాయి.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఆదాయం పెరగడం జరుగుతుంది. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రోత్సాహం అధికారుల అనుకూలత బాగుంటుంది. కుటుంబంలో మీ నిర్ణయాలకు అనుకూలత ఉంటుంది. క్రొత్త కాంట్రాక్టులకు, క్రొత్త పెట్టుబడులకు అనుకూలత అవకాశాలుంటాయి. విద్యలో కృషి బాగుంటుంది.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

స్థిరాస్తుల క్రయవిక్రయాలకు ప్రయత్నాలు జరుపుతారు. పారిశ్రామిక యజమానులకు, వృత్తి జీవనము కలవారికి ప్రోత్సాహకరంగా పరిస్థితులుంటాయి. దూర ప్రాంతములకు ప్రయాణాలు నిర్ణయంకావడం, గృహోపకరణాలు, సౌకర్యాలను పెంచుకొంటారు. వ్యాపార వర్గాలకు ఆధాయము స్వల్పముగా పెరుగుతుంది. కుటుంబసౌఖ్యము బాగుంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

వ్యాపారాలలో ఇబ్బందులను అధిగమిస్తారు. ఆదాయం పెరుగుతుంది. అర్థిక వివాదాలు పరిష్కారమునకు రాగలవు. స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు, గృహమార్పుకై ప్రయత్నాలు సాగుతాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు, స్థాన చలనము, అధికబాధ్యతలు ఉండగలవు. స్పెక్యులేషన్ రంగాలలో ఒడుదుడుకులుంటాయి. మొగమాటానికిపోయి డబ్బు, పరువు నష్టపడే అవకాశాలున్నందున జాగ్రత్త అవసరం.

### అంతరరాష్ట్ర వాలీబాల్ పోటీలో...

# ప్రతిభ చాటిన నెల్లూరు యువత



తమిళనాడు రాష్ట్రంలోని శివ గంగ పట్టణంలో ఇటీవల నెహ్రూ యువ కేంద్ర నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్-2013లో నెల్లూరుజిల్లా నుండి పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ క్యాంప్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన యువత తమ కళలను ప్రదర్శించారు. 'పినాకిని' బృందం ఆంధ్రరాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను వివరించింది. క్రీడా విభాగంలో జరిగిన వాలీబాల్ పోటీలో పినాకిని యూత్‌వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు తన ప్రతిభతో ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ క్యాంప్‌లో ముఖ్యఅతిథులుగా శివగంగ నెహ్రూ యువకేంద్ర కో-ఆర్డినేటర్ కె.జవహర్, నెహ్రూ యువకేంద్ర జోనల్ డైరెక్టర్ ఎమ్.సదాచరావెల్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో పాటు పాండిచ్చేరికి చెందిన యువకళాకారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం

నెల్లూరు బృందావనంలో ఉన్న శ్రీ రాగప్రణీత స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలుప్రాంతాల్లోని రోగులు శిబిరానికి వచ్చారు. హైదరాబాద్ ఈఎన్‌టీ రీసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రముఖ ఈఎన్‌టీ వైద్యనిపుణులు డా॥ జీవీఎస్ రావ్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో హియరింగ్ సెంటర్ అధినేత జి.రాధాకృష్ణ, నగరంలోని ప్రముఖ ఈఎన్‌టీ వైద్యనిపుణులు డా॥ఏ.వెంకట రమణారెడ్డి, సీమెన్స్ కంపెని రాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్ ప్రభు, ఇంకా పలువురు వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు సేవలందించారు.

# ఉపాధి సొమ్ము స్వాహా

కలువాయి మండలంలో ఉపాధి కూలీలకు కేటాయించిన నిధులలో రూ.60వేలు కేశమనేనిపల్లి సిఎస్‌పి స్పందన స్వాహాచేసింది. ప్రభుత్వం పేదవారికి పనికల్పించే దృక్పథంతో అమలుచేస్తున్న ఉపాధికూలీ పథకం నిధులను కూలీలకు చెల్లించకుండా వారు అడిగినా సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్న సిఎస్పీపై యంపిడిఓ గాయత్రిదేవికి మాజీ ఎంపిపి బొలగాకుల అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో కూలీలు ఫిర్యాదు చేసారు. ఫోర్జరీ సంతకాలతో వెంకయ్యస్వామి గ్రూపు, విజయలక్ష్మీ గ్రూపు తదితర ఉపాధి సంఘాలకు సంబంధించిన సొమ్మును స్పందన స్వాహా చేసినట్టు, అంతేగాక గతంలో మరణించిన ఐదుగురు కూలీలు బతికే వున్నట్టు, కూలీకి రానివారి పేర్లు వచ్చినట్లు చూపిస్తూ ఫోర్జరీ చేసినట్లు వారు ఆరోపించారు. యంపిడిఓ ఆదేశాల మేరకు కార్యాలయానికి వచ్చిన స్పందనను ప్రశ్నించగా తన తప్పు ఒప్పుకుని, రెండు నెలల్లో కూలీల సొమ్ము తిరిగి చెల్లిస్తానని అన్నారు. దీనిపై యంపిడిఓ గాయత్రిదేవి స్పందన నుంచి రాతపూర్వక హామీ తీసుకున్నారు.


ఈ విషయాన్ని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు తెలియజేస్తానన్నారు. కాకపోతే సిఎస్పీ స్పందన వెనుక అదే గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి హస్తమున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిధుల స్వాహాపై విచారణ జరిపి తగుచర్యలు తీసుకుంటే బాగుంటుంది.




వధువు కావలెను

## పెళ్లి సంబంధాలు

వరుడు కావలెను



1. 1982 ఏప్రిల్ 8 జననం. ఎత్తు 5'9". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం కన్సల్టెంట్, టెక్నాలజీ, డెలాయిట్, హైదరాబాద్. జీతం నెలకు 85,000/-. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్థివాటా 21/2కోట్లు. స్వస్థలం కర్నూలుజిల్లా. ప్రస్తుతనివాసం అనంతపూర్.
2. 1986 నవంబరు 3 జననం. ఎత్తు 6'1". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం సీనియర్ నెట్‌వర్క్సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్, ఐ.యస్.ఐహెల్త్‌కేర్ కార్పొరేషన్(అమెరికా). జీతం నెలకు 7.000డాలర్లు. ఆస్థివిలువ 2కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1985 10 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(ఇ.సి.ఇ). జీతం నెలకు 50,000/-. కంపెనీ హనీవెల్, బెంగుళూరు. ఆస్థివాటా 10కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా.
4. 1982 12 జననం. ఎత్తు 5'9". చదువు యం.సి.ఏ. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, టాటా కన్సల్టెంట్ సర్వీసెస్, చెన్నై. జీతం నెలకు 50,000/-. ఆస్థివిలువ 75లక్షలు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
5. 1983 జూలై 2 జననం. ఎత్తు 6". చదువు బి.ఇ(మెకానికల్). వృత్తి డైరెక్టర్, కొండపల్లి ఫోర్జింగ్(ప్రై)లిమిటెడ్, పటాన్‌చెరువు, హైదరాబాద్. ఆస్థివాటా 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం గుడివాడ.
6. 1984 జూన్ 5 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్ (ఇ.ఇ.ఇ) ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివాటా 15కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1987 జూలై 5 జననం. ఎత్తు 5'3". చదువు యంయస్‌సి(కెమిస్ట్రీ). ఉన్నతమైనరెడ్డి వ్యవసాయకుటుంబం. జీతం నెలకు 10,000/-. ఆస్థివాటా 10లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
8. 1988 జూన్ 22 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్.పి.జి.డి.యమ్. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివిలువ 4కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1987 ఫిబ్రవరి 27 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివిలువ 4కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
10. 1980 సెప్టెంబరు 11 జననం. ఎత్తు 5'4". చదువు యల్.యల్.బి., బి.యల్.యస్(లా కాలేజీ, పూనా) మాస్టర్స్ ఇన్‌లా (యల్.యల్.యమ్). యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, అమెరికా. ప్రస్తుత ఉద్యోగం టీచింగ్ నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా హైదరాబాద్. ఆస్థివాటా 2కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నిజామాబాద్‌జిల్లా.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4. 98480 34522 94406 39460. పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక. ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version





# గూడూరు డివిజన్ వార్తలు

## ఇళ్లస్థలాలకోసం మహిళల ధర్నా




సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

తమకు 2009లో ఇచ్చిన ఇళ్లస్థలాలను అధికారులు రీసర్వే పేరుతో ప్రస్తుతం విచారణ నిర్వహిస్తున్నారని, ఇందువల్ల పలువురు గతంలో అర్హులైన వారి పేర్లు గల్లంతైనాయంటూ సోమవారం గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలుగు దేశంపార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, బి.రమేష్‌ల ఆధ్వర్యంలో 27వవార్డు మహిళలు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ మూడవ విడత ఇందిరమ్మ పథకంలో భాగంగా గూడూరు పట్టణంలోని 27వ వార్డు పరిధిలో ఉన్న డివిఆర్ పల్లి, మాళవ్యానగర్, మఠం తదితర ప్రాంతాల్లో 182 మందిని అర్హులుగా గుర్తించి ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న రీసర్వేలో 56మంది మాత్రమే అర్హులైనట్లు అధికారులు తేల్చారని, గతంలో 182మంది అర్హులైనవారు ప్రస్తుతం 56మందే అర్హులని తేల్చడంలో అంతర్యం ఏమిటని, ఇందులో ఎవరి పాత్ర పాటు ఉందో తెలియచేయాలన్నారు. ఆ ప్రాంతంలో ఉండే వారంతా ఎస్సీ, ఎస్టీ, బిసిలకు చెందిన వారు అధికంగా ఉన్నారని, వారంతా అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో 2009లో ఎంపికచేసిన లబ్ధిదారులకు నేటి వరకు ఇళ్లస్థలాలు ఇవ్వకుండా ఇప్పుడు రీసర్వే పేరుతో తొలగించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గతంలో అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు మంజూరుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని నిరసనను తెలియజేశారు.

## కిరోసిన్ దీపాలతో నిరసన

రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అప్రకటిత కోతలకు, విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సోమవారం రాత్రి వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో కిరోసిన్ దీపాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌నందు కిరోసిన్ దీపాలను వెలిగించుకొని ముత్యాలపేట మీదుగా రైల్వేస్టేషన్ నుండి టవర్‌క్లాక్ సెంటర్ వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి రాకముందే గంటల తరబడి విద్యుత్‌కోతలు విధించడం అన్యాయమని, ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సీజన్ అయినందున ఈ విధమైన కోతల వల్ల విద్యార్థులు పరీక్షలకు తయారుకాలేరని, వెంటనే విద్యుత్ కోతలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ నాయకులు నాశిన నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, మెట్టా రాధాకృష్ణారెడ్డి, మధు రెడ్డి, కస్తూరి గురవయ్య, కరీముల్లా, దాసరి వెంకటేశ్వర్లు, పరమేశ్వరగౌడ్, నాశిన రామయ్య, అన్నం మురళీ, పరచూరి వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి మహాప్రభో



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ నివాస్

తమ సమస్యలను పరిష్కరించాలని, మండల కేంద్రాలకు వెళితే వారు పట్టించుకోవడంలేదని, మీరైనా మాకు న్యాయం జరిగేలా చూడాలని డివిజన్‌లోని పలువురు ప్రజలు సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ నివాస్‌కు సమస్యలను మొరపెట్టుకొన్నారు. పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని పలుమార్లు ఓజిలి మండల తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా పాసుపుస్తకం ఇవ్వకుండా కుంటిసాకులు చెబుతూ మూడు నెలలుగా తిప్పుకొంటున్నారని, ఇదే విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తే త్వరగా పాసుపుస్తకం ఇవ్వమని మండల తహశీల్దార్‌ను ఆదేశించారని, ఐనా ఇప్పటికీ పాసుపుస్తకం ఇవ్వలేదని ఓజిలి మండలం వజ్జవారిపాళెంకు చెందిన రైతు సబ్‌కలెక్టర్ ఎదుట తన ఆవేదన వ్యక్తంచేశారు. తనకు వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని ఓ మహిళ సబ్ కలెక్టర్‌ను వేడుకొంది. అదే విధంగా తన భర్త మృతి చెందాడని, తనకు వింతంతు పింఛను ఇచ్చి ఆదుకోవాలని మరో మహిళ సబ్‌కలెక్టర్‌ను కోరింది. సైదాపురం ఎస్టీకాలనీ వాసులు తమకు సాగుభూములు మంజూరు చేయాలంటూ సబ్ కలెక్టర్‌కు మొరపెట్టుకొన్నారు.

## గ్రామాల్లో శ్మశాన స్థలాలకోసం ప్రత్యేక చర్యలు

**సబ్ కలెక్టర్ నివాస్**

గ్రామాల్లో శ్మశానస్థలాలు, రహదారులు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు రెవెన్యూశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టనున్నదని గూడూరు సబ్ కలెక్టర్ జె.నివాస్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలుగ్రామాల్లో శ్మశాన స్థలాల వివాదం ఉందని, సమస్య వచ్చినపుడు పరిష్కరించడం కాకుండా ఒక ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో ఉన్న శ్మశాన స్థలాలను గుర్తించి, దానికి రహదారి సౌకర్యం ఏర్పాటుచేసి అది కబ్జాకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. కాగా ఈనెల 9వతేదీ నుండి నెలరోజుల పాటు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, రెవెన్యూ పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న వారు తమ సమస్యలను సదస్సు దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కార మార్గాలు చూపించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని డివిజన్‌లోని ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

మహ్మదీమన్ నెట్‌వర్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చిన్నదర్గాలో జరిగిన కార్యక్రమంలో దాదాపు 60మంది పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీబాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రియాజ్‌అహ్మద్, ఎండి ఇస్మాయిల్, కరీముల్లా, పంచాయితీరాజ్ ఏఇ. కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుపై అవగాహన అవసరం

ఇంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే మహిళలు పొదుపుపై అవగాహన కలిగి వుండాలని గూడూరు యూనియన్ బ్యాంక్ బ్రాంచి మేనేజరు సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం స్థానిక సునీతాసేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శారీపెయింటింగ్, బ్లౌజ్ డిజైనింగ్ కలర్ ఫీజింగ్‌లలో శిక్షణ పొందిన మహిళలకు ఆయన సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మహిళలు, పొదుపుపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ మహిళలు వృత్తి విద్యాకోర్సులలో శిక్షణపొంది ఆర్థికంగా తమ కాళ్ల మీద తాము నిలబడుతూ కుటుంబ ఆదాయాన్ని మెరుగు పరచుకోవాలన్న ఆలోచనరావడం, దాన్ని ఆచరించడం చాలా హర్షణీయ పరిణామమని అన్నారు. మహిళలకు పొదుపు ఒకవరంలాంటిదన్నారు.

# మూ'వీ'క్షణం



## తిరిగిరాని లోకాలకు రాజసులోచన



విలక్షణ నటి రాజసులోచన అనారోగ్యంతో 5వ తేదీ ఉదయం చెన్నైలో కన్ను మూశారు. 1953లో 'గుణసాగరి' అనే కన్నడ సినిమాతో ఆమె సినిమాలలో ప్రవేశించారు. 'తాతామనుమడు', 'పాండవ వనవాసం', 'శాంతి నివాసం' వంటి చిత్రాల్లో ఆమె నటించారు.



## పాడుచేస్తున్నామా?

సినిమాలలో అరకొర దుస్తులు ధరించి సమాజాన్ని పాడు చేస్తున్నారంటూ అనుష్క, ప్రియమణిలపై మల్కాజ్‌గిరి కోర్టులో సుబుద్ధ అనే యాక్టివిస్ట్ కేసు వేసింది. ఈ కేసు సినీవర్గాల్లో సంచలనం కలిగించింది. సినిమాల్లో కేవలం ఈ ఇద్దరు హీరోయిన్లు మాత్రమే కురచ దుస్తులు ధరిస్తున్నారా అనే టాపిక్ వచ్చింది. ఈ కేసుకు జడిస్తే ఇక ప్రతి సినిమాలోనూ మనకు హీరోయిన్లు చీరకట్టులో కనిపిస్తారేమో?



## కాస్ట్లీకాస్ట్యూమ్స్

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ 'బాద్షా' షూటింగ్ చివరిదశలో వుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ కాస్ట్యూమ్ కోసం భారీగా ఖర్చుచేశారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ వాడిన ఫ్యాబ్రిక్ కోసం మీటరుకు లక్షరూపాయల చొప్పున ఖర్చు చేశారు. ఈ సినిమా కాస్ట్యూమ్స్ ఖర్చు 3.5 కోట్లు వుంటుందని అంచనా.



## శృతితో 'ఎవడు'

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న 'ఎవడు' చిత్రం తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతుంది. శృతిహాసన్ ప్రధాన హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం వీరిద్దరిమధ్య కాలేజీ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.



## వైజాగ్‌లో గ్రీకువీరుడు

నాగార్జున, నయనతార జంటగా నటిస్తున్న 'గ్రీకువీరుడు' ఏప్రిల్19వ తేదీ విడుదలకు సిద్ధంగా వుంది. ఈ సినిమా ఆడియోను మార్చి 23వ తేదీ వైజాగ్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా ఆడియో ఫంక్షన్ విశాఖలో ఏర్పాటు చేయడం విశేషమే.



## స్టార్లతో పనేంటి

సినిమా రంగంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే మంచు లక్ష్మీ మూడు చిత్రాలను నిర్మించింది. సినిమా నిర్మాతగా కెరీర్ ఎలా వుందని ఆమెను ప్రశ్నిస్తే సినిమాలు నిర్మించడం అంత తేలిక కాదని, మంచి కథ దొరికితే స్టార్లతో కూడా పనిలేదని అంటుంది.

## బోయపాటి బాలకృష్ణ



సింహా కాంబినేషన్ బాలకృష్ణ బోయపాటి శ్రీనులు మరో సినిమాను తెరకెక్కించబోతున్నారు. మే 15 నుండి ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టి ఎన్నికలకు ముందు రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

PDF Compressor Free Version



# వ్యక్తికాదు మానవీయ శక్తి

## గండవరం సేతు రామిరెడ్డి సంతాపసభలో వక్తలు



సంతాపసభలో ప్రసంగిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు టౌనుహాలులో ఈనెల 6న సిపిఐ జిల్లా కార్యదర్శి వి.రామరాజు అధ్యక్షతన కీర్తిశేషులైన మహనీయుడు గండవరం సేతురామిరెడ్డికి ప్రియమిత్రుల అశ్రునివాళి సభ జరిగింది. జీవితాంతం నిస్వార్థ ప్రజాసేవ చేసిన అజాత శత్రువు గండవరం సేతురామిరెడ్డి అని, మిత్రుల పట్ల ఆయన అపార ప్రేమానురాగాలు వెలకట్టలేనివని భావించి సేవాతత్పరుని పట్ల తమకున్న గౌరవాభిమానాలను, జ్ఞాపకాలను వారంతా నెమరువేసుకున్నారు. సభలో రాజ్యసభ సభ్యులు యం.వెంకయ్యనాయుడు, రాష్ట్ర ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, జెక్కా వెంకయ్య, వి.అనంతరామయ్య, జె.కె.రెడ్డి, సి.వి.శేషారెడ్డి, ఎం.ఎల్.సి వితపు బాలసుబ్రహ్మణ్యం, చాట్ల నరసింహారావు, సేతురామిరెడ్డి మేనల్లుడు శాంతా బయోటిక్స్ అధినేత వరప్రసాద్‌రెడ్డి, జె.కిషోర్‌బాబు మొదలగువారు పాల్గొన్నారు. వారంతా ఆయన స్నేహశీలత, నిరాడంబరత, మృదుభాషణం, నిస్వార్థసేవాగుణాల గురించి ఆయనతో తమకున్న అనుబంధం గురించి తెలిపారు. ఆయన 70సంవత్సరాలు తెల్లని పంచె, తెల్లని చొక్కా ధరించి సైకిలుపై తిరుగుతూ నెల్లూరు ప్రజలకు అందించిన సేవలు, వితరణ గురించి కొనియాడారు.

# జగన్ వస్తే చీకట్లు తొలుగుతాయి



రాజన్న రాజ్యంతోనే రాష్ట్రంలో కరెంటు కష్టాలు తొలుగుతాయని రైతులు సుఖపడే రోజులు వస్తాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తాను చేపట్టిన దీవెనయాత్రలో భాగంగా ఆయన బుధవారం ముత్తుకూరు మండలంలోని నేలటూరు, మాచర్ల వారిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలన్నిటని నేటి కాంగ్రెస్ పాలకులు తుంగలో తొక్కారని విమర్శించారు. జగన్‌ని కాంగ్రెస్ జైలులో బంధిస్తే జనం మాత్రం ఆయనను తమ గుండెల్లో బంధించారని ఆ జనం చూపిస్తున్న ప్రేమే జగన్‌ను బయటకు రప్పిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు కాకాణికి మంగళహారతులతో స్వాగతం పలికారు.




సత్యంజీ
సింహపురి సిటి
అందమైన గ్రీన్ పార్క్
వి.బి.ఆర్. స్కూల్ దగ్గర, ధనలక్ష్మీపురం.
మెయిన్ రోడ్డు, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు.

నెం.1 క్వాలిటీతో నిర్మిస్తున్న
అధునాతనమైన
డ్యూప్లెక్స్ హౌసెస్

| ప్రస్తుతం | కన్‌స్ట్రక్షన్ తరువాత |
|---|---|
| 39 లక్షలు | 49 లక్షలు |
| 46 లక్షలు | 56 లక్షలు |
| 50 లక్షలు | 60 లక్షలు |

సర్వీస్ అపార్ట్‌మెంట్స్ 400 Sft.
ఫర్నిచర్‌తో 10 లక్షలు
*Car Parking Extra

33 అం॥ ప్లాట్స్ బై బ్యాక్ పద్ధతిలో
2 సం॥లకే డబుల్ బెనిఫిట్
మొదటి 60 మందికి మాత్రమే.

మీ పెట్టుబడులు రెట్టింపు కొరకు You Tube, R.R., S.Tv., Gem Channels చూడండి.
శుక్రవారం 7.30 P.M.
శనివారం 10.30 A.M.
7.30 P.M.
ఆదివారం 10.30 A.M.

బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
9133 222 558
0861-2318286, 2341183
08622272555
www.satyamglanddevelopers.org
e-mail: jayasankar441@yahoo.com


డా॥బిందుమీననకు...

# "వైద్యరత్న" బిరుదు ప్రదానం



ప్రముఖ న్యూరాలజిస్ట్ డా॥బిందుమీననకు "వైద్యరత్న" బిరుదును ఈనెల 3న ప్రదానంచేశారు. సర్‌సీవీ రామన్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగిన ఉగాది సత్కార కార్యక్రమంలో ఆమెకు ఈ బిరుదును ప్రదానం చేశారు. పలుసేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఆమెకు ఈ బిరుదును ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి సి.రామచంద్రయ్య రాజ్యసభ సభ్యుడు టి.దేవేంద్రగౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సర్‌సీవీరామన్ అకాడమీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయండి

పేదలకు పంపిణీచేసిన భూములు, అసైన్డ్ భూములు, రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించుటలో నిర్దేశించిన రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ నెల 4న నెల్లూరు కలెక్టర్ ఛాంబర్లో రెవెన్యూ అధికారులతో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సెట్‌కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సదస్సులు మార్చి 9 నుండి ఏప్రిల్ 10 వరకు జరుగుతాయని, ఈ సదస్సులలో రెవెన్యూకు సంబంధించిన సమస్యలు పట్టాభూములు, ప్రభుత్వ భూములు, అటవీభూములు, దేవాదాయభూములు, వక్ఫ్ భూములు మరియు చెరువులు, కుంటలు సంబంధించిన రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సదస్సులలో ఆయా గ్రామాలలో ఏళ్లతరబడి అపరిష్కృతంగా వున్న భూసమస్యలు, అడంగళ్లు, పట్టాదారు పాస్‌పుస్తకాలు తదితర సమస్యలపై పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్యాక్రాంత భూములను లబ్ధిదారులు సాగుచేసుకొనే భూములను ఇతరులు ఆక్రమించుకోకుండా చర్యలు తీసుకొనేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వశాఖల ద్వారా ఇచ్చే వివిధ రకాల ధృవపత్రాల పంపిణీలను సకాలంలో అందించేలా చూడాల్సిన అవసరం వుందన్నారు. మీ సేవా కేంద్రాల సేవలు పటిష్టంగా అమలుచేసి అడంగళ్లు, ఆర్.ఓ.ఆర్., కులధృవీకరణ పత్రాలు, భూములకు సంబంధించిన వివరాలలో మార్పులు, చేర్పులు, ధృవీకరించిన భూమి పత్రాల పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జిల్లా రెవెన్యూ అధికారి బి.రామిరెడ్డి, డ్వామా పిడి గౌతమి, డి.ఆర్.డి.ఎ పిడి వెంకటసుబ్బయ్య, యస్.సి.కార్పొరేషన్ ఇడి సోమయ్య, బిసి కార్పొరేషన్ ఇడి కోటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.


అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
ఇంపోర్టెడ్ ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపుగలదు















INVITATION



On behalf of the
NELLOREANS LIVING IN CHENNAI
the reception committee invites you to
MEET & GREET
Editor & Publisher, Lawyer Weekly
**Sri Thunga Siva Prabhath Reddy**
(Prabhu)
Recipient of Two Prestigious International
Awards from NATA & ATA, USA.

Former Union Minister
**Sri M. Venkaiah Naidu, MP**
will be the Chief Guest.

Padmabhushan
**Dr. S.P. Balasubrahmanyam**
Play Back Singer
**Sri Singeetham Srinivasa Rao**
Film Writer & Director
**Sri K. Narasa Reddy**
Chairman, Kences Group
will be Guests of Honour.

**Prof. C.M.K. Reddy,** DSc FRCS
President, TN Medical Practitioners' Association
& All India Telugu Federation
presides.

At 06.05pm, on 10th March 2013,
Sunday at Godavari Hall
Andhra Social & Cultural Association (ASCA)
22, Vijaya Raghava Road, T-Nagar, Chennai.

**PROGRAM**

Comedy skits
**Harivillu Creations,** Nellore
Invocation
**Smt S.P.Sailaja Sudhakar**
Honouring the dignitaries
Welcome Address
**Sri K. Anil Kumar Reddy**
Contributions by Nelloreans to Chennai
**Prof C.M.K. Reddy**
Introduction of the Awardee
**Sri Vennelakanti**
Vote of thanks
**Sri J.K.Reddy,** FCA

PDF Compressor Free Version



# ఉత్తరక్రియలు



మంచికి మారుపేరుగా నిలిచిన పుణ్యజీవి
అందరి మనసుల్లో ధన్యజీవి
మా జ్ఞాపకాలలో చిరంజీవి
మా ఇంటిదైవం

## శ్రీ చెన్నూరు వెంకటకృష్ణారెడ్డి గారు

తేది. 04.03.13, సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : చెన్నూరు రాజమ్మ

కుమారుడు - కోడలు
చెన్నూరు వెంకటేశ్వరరెడ్డి - శ్రీలక్ష్మి
మనుమడు : చెన్నూరు రాకేష్‌రెడ్డి - సౌమ్య
మనుమరాలు : చెన్నూరు మన్విత

కూతురు - అల్లుడు
పిడూరు అరుణ - పిడూరు సుబ్బారెడ్డి
మనుమడు : పిడూరు శంకర్‌రెడ్డి - ప్రమస్మిత
మనుమరాలు : పిడూరు స్వప్న

ఉత్తరక్రియలు: తేది 14-03-13 గురువారం నెల్లూరు, రామలింగాపురంలోని మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.